బునాదిగాని కాల్వ పనులు పూర్తిచేసి, గోదావరి జలాలను అందించాలి 4


# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక


నియోజకవర్గ వ్యాప్తంగా సమగ్రమైన రోడ్ల నెట్వర్క్‌ను రూపొందించండి

➤ మిగతా 3వ పేజిలో..

సూర్యాపేట | శనివారం | 17-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 174 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం

శ్రీహరికోట,ఆగస్ట్1( నిజం చెపుతాం న్యూస్ )



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ.. ఇస్రో మరో ఘనత సాధించింది. శ్రీహరికోట షార్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఇవాళ ఉదయం సరిగ్గా 9 గంటల 17 నిమిషాలకునిప్పులు చిమ్ముతూ అంతరిక్షంలోకి వెళ్లింది. 17 నిమిషాల పాటు సాగిన ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కాగా.. 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులను పర్యవేక్షణ టార్గెట్ గా సైంటిస్టులు ఈ మిషన్ ను ప్రవేశపెట్టారు. ఈ ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ బరువు 119 టన్నులు, ఎత్తు 34 మీటర్లు, వెడల్పు 2 మీటర్లుగా ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 475 కిలోమీటర్ల ఎత్తున శాటిలైట్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా డిజైన్ చేశారు. ఈవోఎస్-08 శాటిలైట్ బరువు 175.5 కిలోలు. ఇక ఈ శాటిలైట్‌లో మూడు పే లోడ్స్‌ని ఇస్రో శాస్త్రవేత్తలు అమర్చారు. అవి ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ , పేలోడ్ మిడ్-వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లు.. ఇవి భూమికి సంబంధించిన చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. అలాగే ఇవి తీసిన పిక్స్ ని పరిశీలించి వాతావరణం పరిస్థితులు, విపత్తులపై అధ్యయనం నిర్వహిస్తారు. ఈ ఉపగ్రహం ఏడాది పాటు సేవలను అందజేయనుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో తెలిపింది. అంతేకాదు, ఇది %యూూం% ప్రాజెక్ట్‌కు అవకాశాలను తీసుకొస్తుందని, సరికొత్త మిషన్లకు శ్రీకారం చుడుతుందని ఇస్రో చెబుతోంది. పీఎస్ఎల్వీ ప్రయోగాలకు ఎక్కు సమయం,

➤ మిగతా 2వ పేజిలో..

# రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ భేటీ

- అరగంట పాటు వివిధ అంశాలపై చర్చ
- ఫోర్త్ సిటీ ఏర్పాటుపై సుదీర్ఘ చర్చ
- పెట్టుబడులు పెట్టేందుకు ఫాక్స్‌కాన్ సానుకూలత

న్యూఢిల్లీ,ఆగస్ట్16(( నిజం చెపుతాం న్యూస్ )

సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కిడికి వెళ్లినా తెలంగాణకు పెట్టుబడులు రప్పించడమే లక్ష్యం గా అడుగులు వేస్తున్నారు. ఈ విషయంలో ఆయన సక్సెస్ అవుతున్నారు కూడా. రెండు రోజుల పర్యటన లో భాగంగా ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు భేటీ అయ్యారు. దాదాపు అరగంట పాటు వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతోనూ సమావేశమయ్యారాయన. తెలంగాణలో నాలుగో సిటీని ఏర్పాటు చేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ఉండగా, ముచెర్లలో నాలుగో సిటీకి ప్లాన్ చేస్తున్నారు. అక్కడ స్పోర్ట్స్ మాత్రమే కాకుండా ఐటీ, హెల్త్ విభాగాలను రప్పించేందుకు ప్రణాళికలు రచించారు. అమెరికా, కొరియా టూర్‌లో కొత్త సిటీ గురించి రేవంత్ టీమ్ చెప్పడం, తాను పర్యటనకు



## సీఎం రేవంత్‌తో అభిషేక్ మనుసింఘ్వీ భేటీ

న్యూఢిల్లీ,ఆగస్ట్16(((( నిజం చెపుతాం న్యూస్ )

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు కాంగ్రెస్ సీనియర్ నేత, న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ. ఇరువురు మధ్య దాదాపు పావుగంట సేపు మాట్లాడినట్టు తెలుస్తోంది.

➤ మిగతా 2వ పేజిలో..

వస్తామన్నారు అక్కడి వ్యాపారవేత్తలు.రెండురోజుల టూర్‌లో భాగంగా

➤ మిగతా 2వ పేజిలో..

## మంకీఫాక్స్ అంటువ్యాధి

- మంకీఫాక్స్‌ను గ్లోబల్ ఎమర్జెన్సీగా ఆరోగ్య సంస్థ ప్రకటన
- ఆఫ్రికా దేశంలో 17,500 మంకీ ఫాక్స్ కేసులు నమోదు
- హైదరాబాద్‌లోనూ అప్రమత్తమైన అధికారులు

న్యూఢిల్లీ,ఆగస్ట్16( నిజం చెపుతాం న్యూస్ )

కరోనా కంటే మంకీఫాక్స్ డేంజర్,ఇది అంటువ్యాధి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ ఎమర్జెన్సీగా ప్రకటన జారీ చేయడంతో హైదరాబాద్ నగరంలో అలర్ట్ ప్రకటించారు. ఆఫ్రికా దేశ విద్యార్థులు హైదరాబాద్ నగరంలో ఉన్న నేపథ్యంలో అప్రమత్తత ప్రకటించారు.ఆఫ్రికా దేశంలో ఇప్పటికే 17,500 మంకీ ఫాక్స్ కేసులు నమోదయ్యాయి.ఈ మహమ్మారి వల్ల 460 మంది మరణించారు. ఇది అంటువ్యాధి కావడంతో ఆఫ్రికన్ విద్యార్థులు హైదరాబాద్ నగరంలో ఎక్కువగా ఉన్నందున డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికతో హైదరాబాద్ వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. ఆఫ్రికాలో మంకీపాక్స్ వైరస్ కేసులు పెరుగుతుండటంతో ఆఫ్రికన్ యూనియన్ హెల్త్ వాచ్‌డాగ్ ప్రజారోగ్యశాఖ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది.ఈ వైరస్ వ్యాప్తి పలు ఆఫ్రికన్ దేశాల్లో, డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో వ్యాపిస్తుంది.మంకీపాక్స్‌ను కాంటినెంటల్ సెక్యూరిటీ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటిస్తున్నామని ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అధిపతి

➤ మిగతా 2వ పేజిలో..

## వాజ్‌పేయికి నివాళులర్పించిన ప్రధాని మోడీ

**నివాళులర్పించిన ప్రముఖులు**



న్యూఢిల్లీ,ఆగస్ట్16( నిజం చెపుతాం న్యూస్ )

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని 2018 ఆగస్ట్ 16న దేశం కోల్పోయింది. అటల్ జీ ఆరవ వర్ధంతి. ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని సాద్వీ అటల్ వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళులర్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వచ్చారు. ఈ సందర్భంగా భారతరత్న వాజ్‌పేయి చిత్రపటానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు కేంద్ర మంత్రులు, అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) భాగస్వామ్యానికి చెందిన నేతలు కూడా వాజ్‌పేయికి నివాళులర్పించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని స్మరించుకుంటూ ప్రధాని మోదీ సోషల్ మీడియా హ్యాండిల్‌లో రాశారు.. తన జీవితమంతా దేశసేవకే అంకితం చేశారు.

➤ మిగతా 2వ పేజిలో..

# విప్లవాత్మక జిఎస్టీపై పునరాలోచన ఏదీ ?

- ఈ భారాలపై ఎక్కడ మొర పెట్టుకోవాలి
- ఇన్సూరెన్స్‌లపై జిఎస్టీ విధించడం ఎంతకాలం
- మధ్యతరగతి ప్రజలకు భారంగా సొంతింటి కల



న్యూఢిల్లీ,ఆగస్ట్16( నిజం చెపుతాం న్యూస్ )

భారత్ లాంటి దేశాల్లో పన్నులు సరళీకృతంగా ఉండాలి. ఒకే పన్ను విధానం అంటూ జిఎస్టీని తీసుకుని వచ్చినా పన్నుల భారాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించడం లేదు. ప్రతి పనికి జిఎస్టీని విధించడం దారుణం కాక మరోటి కాదు. హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, బీమా మొత్తాలపై జిఎస్టీ విధించడం దారుణం కాక మరోటి కాదు. దీనిపై ఇటీవల పార్లమెంటులో ప్రస్తావనకు వచ్చినా ఆర్థికమంత్రి చెప్పిన సమాధానం ప్రజలను అవమానించేదిగా ఉంది. దీనిని ప్రస్తావించిన కేంద్రమంత్రి నితిని గడ్కరీని కూడా నిర్మలా సీతరామన్ అవమానించారు. ఒక్కరు ప్రస్తావించిన అంశాన్ని 200మంది పట్టుకుని సాగదీసారని తన తలబిరుసు సమాధానంతో చెప్పారు. పెట్రో ధరలపై జిఎస్టీ విధించడం లేదు. గ్యాస్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచేశారు. ప్రజలు కడుతున్న పన్నులతో పాలకులు రాజ్యాలు ఏలుతున్నారు. తమ సుఖాలకు ఖర్చు చేస్తున్నారు. పథకాల పేరుతో వంచన చేస్తున్నారు. నిజానికి జీఎస్టీని 18 నుంచి 5 శాతానికి పరిమితం చేయాలి. పన్నుల పేరుతో ఎలా బాదుతున్నారో చర్చించాలి. ఇల్లు కొనాలంటే రకరకాలు పన్నుల రూపంలో బాదేస్తున్నారు. రిజిస్ట్రేషన్లకు రాష్ట్రాలు లక్షల్లో వసూలు చేస్తున్నారు. మధ్య తరగతి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. ఇలా రకరకాల పన్నులపై చర్చించాలి. అవసరమైతే పార్లమెంటులో ప్రత్యేకంగా చర్చించే ధైర్యం చేయాలి. బ్యాంకుల రుణ వితరణలో లక్ష కోట్ల రూపాయల తరుగుదల కనిపించిందని గతేడాది రిజర్వుబ్యాంకు వెల్లడించడం గమనిస్తే, గిరాకీ మందగించడం వల్లనే కొత్త పరిశ్రమలు, వ్యాపారాలను పెట్టడానికి రుణాలు తీసుకునేవారు కరవవుతున్నారని స్పష్టమవుతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తరచూ మాంద్యానికి గురవుతూనే ఉంటుంది. అది సహజ పరిణామం కూడా. ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాలు ఒక సరళ సూత్రాన్ని పాటించి విజయం సాధించాయి. భారత్ కూడా అలాంటి ఉద్దీపన విధానాన్ని చేపట్టాలి. కొన్ని రంగాలు తమ సామర్థ్యం మేరకు ఉత్పత్తి సాగించలేక పోయాయి. ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచితే ఆర్థిక వ్యవస్థలోకి ధన ప్రవాహం, దానితోపాటే గిరాకీ పెరిగి, పరిశ్రమలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత ఎక్కువగా వినియోగించుకుంటాయి. దీనికి ఉద్దీపనలు ఇవ్వాలే తప్ప కొందరు కార్పోరేట్లకు రుణాలను మాఫీచేయడం, ఎగవేతదారుల రుణాలను మాఫీ చేయడం దేశ అభివృద్ధి కాదు. అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడే భాగ్యం కలిగిందని సంతోషపడుతున్న వేళ రూపాయితో పోల్చుకుంటే మనం ఎప్పటికీ బలహీనంగానే ఉంటున్నాం. బలహీన దేశాలైన సూడాన్ లాంటి దేశాల్లో మాత్రమే మనం బలవంతులం.

# చంద్రబాబుతో టాటా గ్రూప్ ఛైర్మన్ భేటీ

- ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్
- పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు
- స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటు



అమరావతి,ఆగస్ట్16(( నిజం చెపుతాం న్యూస్ )

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్.. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం.. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు కానుంది.. సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా,

➤ మిగతా 2వ పేజిలో..

## నేడు దేశవ్యాప్తంగా 24 గంటల పాటూ వైద్య సేవలు బంద్

**ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటన**

న్యూఢిల్లీ,ఆగస్ట్16(నిజం చెపుతాం న్యూస్ )

కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో 31 ఏళ్ల జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్యపై దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. జూనియర్ డాక్టర్ హత్య కేసులో నిందితులను శిక్షించాలని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తం గా ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. గత ఏడు రోజులుగా ఆరోగ్య

➤ మిగతా 2వ పేజిలో..

## అన్నా క్యాంటీన్లు ద్వారా 5 రూపాయలకు భోజనం పెట్టడం చాలా మంచి కార్యక్రమం

**కూటమి పెద్దలకు స్టూడెంట్స్ కోఫుకాన్ కరాటే క్లబ్ చీఫ్.ఇన్ స్ట్రక్టర్.ఎగ్జామినార్ బాకూరు పాండు రాజు ప్రత్యేక ధన్యవాదములు**




నిజం న్యూస్ గూడెం కొత్తవీధి అల్లూరి సీతారామ రాజు జిల్లా
గూడెం కొత్తవీధి చింతపల్లి.

అల్లూరి సీతారామరామరాజు జిల్లా మన్యం గిరిజన ప్రాంతంల్లో మండలానికో అన్నా క్యాటిన్లు ఏర్పాటు చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి గౌ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్వాత్రంత్ర్యం దినోత్సవ రోజు ప్రకటించటం చాలా సంతోషం కలిగింది అని స్టూడెంట్స్ కోఫుకాన్ కరాటే క్లబ్ చీఫ్.ఇన్ స్ట్రక్టర్. ఎగ్జామినార్ బాకూరు పాండు రాజు తెలియజేసారు.

గిరిజన నిరు పేద ప్రజలు, చదువుకునే విద్యార్థులకు,కూలి నాలు చేసుకువారు ఆకలితో ఉండకూడదు అనే లక్ష్యంతో ప్రజలందరికి అన్నా క్యాంటీన్లు ద్వారా 5 రూపాయలకు భోజనం పెట్టడం చాలా మంచి కార్యక్రమం అని ఈ సందర్బంగా రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారికి, డ్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ గారికి గిరిజన శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్య రాణి గారికి స్టూడెంట్స్ కోఫుకాన్ కరాటే క్లబ్ చీఫ్.ఇన్ స్ట్రక్టర్.ఎగ్జామినార్ బాకూరు పాండు రాజు గిరిజన ప్రజలు దరుపున పత్యేక ధన్యవాదములు తెలిపారు.అన్నా క్యాంటీన్లు జిల్లా గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చెయ్యాలని కరాటే క్లబ్ ద్వారా మూడు నెలలు ముందు ప్రభుత్వనికి ప్రకటన ద్వారా తెలియజేశామని ఈ సందర్బంగా అన్నారు.

## వైద్య సేవలు నిమిత్తం బురదలో ఇర్కో పోయిన అంబులెన్స్




నిజం న్యూస్ గూడెం కొత్తవీధి అల్లూరి జిల్లా

గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీకి చెందిన మారుమూల గ్రామమైన ఇంద్ర నగర్ కొత్తూరు గ్రామానికి పి ఎఫ్ చి మెడికల్ క్యాంపు నిర్వహించడానికి ఈరోజు ఉదయం.10 గంటలకు వెళ్తున్న 104 అంబులెన్స్ కల్వర్టులో కూరుకుపోవడం వలన, క్యాంప్ కు వెళ్లిన వైద్య సిబ్బంది చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 10. గంటల నుండి ప్రయత్నం చేసిన రాకపోయే సరికి హెల్త్ అసిస్టెంట్ సత్య నారాయణ, రింతాడ గ్రామం వెళ్ళి ట్రాక్టర్ ట్రాక్టర్ సహాయంతో అంబులెన్స్ ను బయటకు తీయడం జరిగింది.రింతాడ గ్రామస్తులు,వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు సహకరించారు.

## చంద్రబాబుతో టాటా గ్రూప్ చైర్మన్ భేటీ

➢ మొదటి పేజి తరువాయి

టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కో–చైర్మన్‌గా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు.. పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఈ టాస్క్ ఫోర్స్ పనిచేయనుంది.. ఇక, అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం.ఈ సంస్థ ఏర్పాటులో భాగస్వామికానుంది టాటా గ్రూప్. రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై టాటా గ్రూప్ ఛైర్మన్‌తో చర్చలు జరిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాధ్రప్రదేశ్- విజన్ 2047 రూపకల్పన అంశాలపై సమావేశంలో చర్చకు వచ్చాయి.. 2047 నాటికి ఏపీని నంబర్ వన్ ప్లేస్‌లో నిలపడమే లక్ష్యంగా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మేధావులు, పరిశ్రమల ప్రముఖులు సభ్యులుగా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఏ 2047 ఆర్థికాభివృద్ధి కోసం టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.. చంద్రశేఖరన్ ఈ టాస్క్‌ఫోర్స్‌కు కో–ఛైర్‌గా ఉంటారని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను అన్నారు.. ఎయిర్ ఇండియా, విస్తారాతో ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచే అంశంపై చంద్రశేఖరన్ తో చర్చించాం. వివిధ రంగాలలో అనేక ఇతర కంపెనీల భాగస్వామ్యం కల్పించే అంశం పైనా చర్చించామని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

## సీఎం రేవంత్‌తో అభిషేక్ మనుసింఘ్వీ భేటీ

➢ మొదటి పేజి తరువాయి

వివిధ అంశాలపై చర్చించినట్టు తెలుస్తోంది. తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్విని కాంగ్రెస్ హైకమాండ్ ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ నుంచి ఒక సీటు ఉంది.గతంలో బీఆర్ఎస్‌లోవున్న కె కేశవరావు ఆ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్‌కి వచ్చారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో రాజ్యసభ సీటుకు ఉపఎన్నిక అనివార్యమైంది. కేకే ప్లేస్‌లో అభిషేక్ మనుసింఘ్వీకి పెద్దల సభకు పంపించాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించింది. ఆయనకు టికెట్ ఓకే చేసింది కూడా. సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారు అభిషేక్ మనుసింఘ్వీ. 2001 నుంచి పార్టీ అధికార ప్రతినిధిగా పని చేస్తున్నారు. రెండుసార్లు పెద్దల సభకు ఎన్నికయ్యారు. అయితే ఈ ఏడాది మొదట్లో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి పోటీ చేశారు. బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. ఆయన అనుభవాన్ని గుర్తించిన కాంగ్రెస్ పెద్దలు, మనుసింఘ్వీని రాజ్యసభకు పంపాలని నిర్ణయించు కుంది. ఈనెల 21న రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగనుంది. 27న నామినేషన్ ఉప సంహరణ ప్రక్రియకు గడువు ఉంది. సెప్టెంబర్ మూడున పోలింగ్ జరగనుంది.. అదే రోజు ఫలితాలు వెల్లడికానున్నాయి.

## రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌తో ఫాక్స్‌కాన్ చైర్మన్ భేటీ

➢ మొదటి పేజి తరువాయి

ఢిల్లీకి వెళ్లారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ క్రమంలో ఆయనతో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు సమావేశమయ్యారు. ఫోర్త్ సిటీ ఏర్పాటు గురించి ఆయనకు వివరించారు. ఈ విషయంలో మీ విజన్ అద్భుతంగా ఉందన్నారు యంగ్. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలత వ్యక్తంచేశారు. ఇండస్ట్రీస్, సర్వీస్ సెక్టార్ల విస్తరణకు అపారమైన అవకాశాలు ఉండడంతో త్వరలో హైదరాబాద్‌ను సందర్శిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశం తర్వాత ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యుంగ్ లియు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఇరువురు మధ్య పెట్టుబడుల అంశం ప్రస్తావనకు వచ్చింది. దీనిపై రాహుల్ ట్వీట్ చేశారు. యంగ్‌ని కలవడం చాలా ఆనందంగా ఉందని, సాంకేతిక ఆవిష్కరణలపై తాము చర్చలు జరిపామన్నారు. ఫాక్స్‌కాన్ కంపెనీ ఇప్పటికే తెలంగాణలో పెట్టుబడులు పెట్టింది. 1200 కోట్ల రూపాయలతో రంగారెడ్డి జిల్లా కొంగర కొలాన్‌లో ప్లాంట్ నెలకొల్పింది. ప్లాంట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరో నెల లేదా రెండు నెలల్లో ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తులను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. దీనిద్వారా తొలి ఏడాదిలో 25వేల మంది ఉపాది అవకాశాలు వస్తాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

## ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం

➢ మొదటి పేజి తరువాయి

ఖర్చు కూడా అధికమే. కానీ, ఎస్ఎస్ఎల్వీ చాలా ప్రత్యేకమైనది. తక్కువ ఖర్చు, సమయం, పరిమిత మానవవనరుల సాయంతో కేవలం 72 గంటల వ్యవధిలో ప్రయోగానికి సిద్ధం చేయవచ్చు. ఇది ఇస్రో వాణిజ్య ప్రయోగాలను మరింత రెట్టింపు చేయగలదని భావిస్తున్నారు. దీనివల్ల ప్రపంచ అంతరిక్ష వాణిజ్యంలో ఇండియా వాటా పెరుగుదలకు తోడ్పడుతుంది. కాగా, 2022లో తొలిసారిగా నిర్వహించిన ఎస్ఎస్ఎల్వీ ప్రయోగం విఫలమైంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యల తెలుసుకొని 2023లో మరో ప్రయోగం నిర్వహించి సక్సెస్ అయింది.

## నేడు దేశవ్యాప్తంగా 24 గంటల పాటూ వైద్య సేవలు బంద్

➢ మొదటి పేజి తరువాయి

సేవలు స్తంభించగా, తోటి విద్యార్థికి న్యాయం చేయాలంటూ జూనియర్ డాక్టర్లు ఆందోళన కొనసాగిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔట్ పేషెంట్, అత్యవసర సేవలు నిలిచిపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు.కాగా, ఆసుపత్రిని సందర్శించిన గవర్నర్ బోస్ సంబంధిత జూనియర్ వైద్యులతో మాట్లాడారు. దేశంలోని అన్ని నగరాల్లో వైద్యులు నిరసనలు తెలుపుతున్నారు. విధుల నుంచి బహిష్కరించిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ట్రైనీ డాక్టర్ హత్యకు నిరసనగా రేపు దేశవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటించింది. 17వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అత్యవసర వైద్య సేవలకు మినహాయింపు ఉంటుంది. ఈ మేరకు అర్ధరాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. మరోవైపు జూనియర్ డాక్టర్ హత్యపై పశ్చిమ బెంగాల్ అర్ధరాత్రి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి మహిళా స్వాతంత్ర్యం కోసం నిర్వహించిన ఆందోళన హింసాత్మకంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల అర్ధరాత్రి మహిళలు నిరసన తెలిపారు. ఆందోళనకారులుగా చెప్పుకుంటున్న దాదాపు 40 మంది వ్యక్తులు గురువారం అర్ధరాత్రి %=+% కార్ హాస్పిటల్‌లోకి చొరబడి విధ్వంసం సృష్టించారు.

## వాజ్‌పేయికి నివాళులర్పించిన ప్రధాని మోడీ

➢ మొదటి పేజి తరువాయి

భారతదేశం గురించి అతని కలను నెరవేర్చడానికి మేము నిరంతరం పని చేస్తూనే ఉంటాము. దీనితో పాటు నివాళి కార్యక్రమానికి సంబంధించిన కొన్ని చిత్రాలను కూడా ప్రధాని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రార్థనా సమావేశం కూడా ఏర్పాటు చేశారు. 2018లో ఈ రోజున ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో దీర్ఘకాల అనారోగ్యంతో మరణించారు. దేశ నిర్మాణంలో ఆయన చేసిన కృషికి లెక్కలేనంత మంది ప్రజలు ఆయనను గుర్తుంచుకుంటారు.

ఈ సందర్భంగా హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. దేశంలో రాజకీయ స్వచ్ఛత, దేశ ప్రయోజనాల పట్ల విధేయత, సిద్ధాంతాల పట్ల దృఢత్వం ప్రశ్న వచ్చినప్పుడల్లా వాజ్‌పేయిని తప్పకుండా గుర్తుంచుకుంటారని అన్నారు. ఒకవైపు బీజేపీ స్థాపన ద్వారా వాజ్‌పేయి జాతీయ ప్రయోజనాలను ప్రచారం చేశారని, మరోవైపు ప్రధానిగా దేశాన్ని వ్యూహాత్మకంగా, ఆర్థికంగా బలోపేతం చేశారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. మాజీ ప్రధాని అటల్ జీ వర్ధంతి సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కోట్లాది మంది భాజపా కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని అభివర్ణిస్తూ, 'నైపుణ్యం కలిగిన ఆర్గనైజర్‌గా ఆయన పనిచేశారు. భావజాలం, సూత్రాల ఆధారంగా, అటల్ జీ జీవితం ఎల్లప్పుడూ జాతికి అంకితం చేయబడింది. ఈ రోజు ఆయన స్మారక దినం, అతనికి అనేక నివాళులు.' అంటూ రాసుకొచ్చారు. వాజ్‌పేయికి నివాళులర్పించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, 'రాజకీయవేత్తగా, డైనమిక్ కవిగా, రచయితగా అటల్ జీ వివిధ రంగాల్లో తన వంతు సహకారం అందించారు.' అని బిర్లా అన్నారు భారతదేశం ఒక భూభాగం కాదని, సజీవ దేశం అని, దేశం, సమాజం కోసం ఆయన చేసిన అంకితభావం మనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పేవారు.భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా వాజ్‌పేయిని భారత రాజకీయాలకు 'అజాతశాస్త్రి' అని అభివర్ణించారు. సేవ, సుపరిపాలనకు బలమైన పునాది వేయడంతో పాటు, పోఖ్రాన్ అణు పరీక్ష ద్వారా భారతదేశం అపారమైన సామర్థ్యాన్ని యావత్ ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. వాజ్‌పేయికి 2015లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో వాజ్‌పేయి ఒకరు. అతను మూడుసార్లు దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు, అతని మొదటి పదవీకాలం 1996లో కేవలం 13 రోజులు మాత్రమే. దీని తర్వాత, అతను 1998లో మళ్లీ ప్రధానమంత్రి అయ్యాడు. 13 నెలల పాటు ఈ పదవిలో ఉన్నారు. 1999 సంవత్సరంలో అతను మూడవసారి దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు. ప్రధానమంత్రిగా తన పదవీకాలాన్ని పూర్తి చేసిన మొదటి కాంగ్రెసేతర నాయకుడు వాజ్ పేయ్.

## మంకీఫాక్స్ అంటువ్యాధి

➢ మొదటి పేజి తరువాయి

జీన్ కసేయా చెప్పారు.–ఆఫ్రికన్ విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి వచ్చి ఉన్నందున, ఈ అంటు వ్యాధి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఉన్నత విద్య అభ్యసించే ఆఫ్రికన్ విద్యార్థులకు హైదరాబాద్ ప్రముఖ గమ్యస్థానంగా ఉంది.డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికతో హైదరాబాద్ వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. దీంతో ఆఫ్రికన్ విద్యార్థులపై వైద్యులు దృష్టి సారించారు. ఆఫ్రికాలో 2022వ సంవత్సరంలో మంకీఫాక్స్ వ్యాధిని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గుర్తించింది.ఈ వైరస్ మశూచి వంటి లక్షణాలతో కూడిన వైరల్ జూనోటిక్ వ్యాధి అని తేలింది. ఈ వైరస్ మంకీపాక్స్ వైరస్ వల్ల సంభవిస్తుంది.ఈ వ్యాధిని మొదటిసారిగా 1958వసంవత్సరంలో కోతుల్లో కనుగొన్నారు. మొదటి మానవ కేసు 1970వ సంవత్సరంలో డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో వెలుగుచూసింది. 2003వ సంవత్సరంలో ఆఫ్రికా వెలుపల మొట్టమొదటి మంకీపాక్స్ వ్యాప్తి అమెరికాలో వెలుగుచూసింది. మంకీఫాక్స్ వైరస్ గాలి ద్వారా సంక్రమించే కోవిడ్‌లా కాదు.ఈ వైరస్ సోకిన వ్యక్తులతో ప్రత్యక్ష పరిచయం, లైంగిక సంపర్కం లేదా గాయాలతో సన్నిహిత సంబంధం ద్వారా మాత్రమే వ్యాధి సోకుతుంది. మంకీఫాక్స్ లక్షణాలు:మంకీఫాక్స్ వైరస్ లక్షణాలు శోషరస గ్రంథుల వాపు, జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, తీవ్ర బలహీనతలుంటాయి. జ్వరం వచ్చిన 1–3 రోజులకు చర్మంపై దద్దుర్లు మొదలవుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గురువారం మంకీపాక్స్‌ను అంతర్జాతీయ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించడంతో, ప్రజలు ఈ వైరస్ ప్రమాద కారకాలు,ఎక్స్‌పోజర్‌ను తగ్గించే చర్యల గురించి తెలుసుకోవాల్సి ఉందని డాక్టర్లు చెబుతున్నారు.ఆఫ్రికా దేశం నుంచి హైదరాబాద్ కు విద్యార్థులు వచ్చినందున,మంకీఫాక్స్ వైరల్ ఇన్‌ఫెక్షన్ గురించి సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హైదరాబాద్ నగరానికి చెందిన ఆశ్రిత ఆసుపత్రి డాక్టర్ రామ్మోహన్ రావు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఆఫ్రికా విద్యార్థుల వల్ల మంకీఫాక్స్ వైరస్ ప్రబలినట్లు ఎలాంటి కేసులు రాలేదని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు. ఈ వైరస్ గురించి హైదరాబాద్ లో ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని డాక్టర్ రాజారావు కోరారు. ఆఫ్రికన్ దేశాలకు చెందిన మంకీఫాక్స్ రోగుల ప్రయాణ చరిత్రను తప్పనిసరిగా ట్రాక్ చేయాలి.మంకీపాక్స్ వైరస్ సోకిన వ్యక్తులతో ప్రత్యక్ష పరిచయం ద్వారా వ్యాపిస్తుంది. గత 21 రోజుల్లో ఆఫ్రికా నుంచి హైదరాబాద్ వచ్చిన వారి ప్రయాణ చరిత్రను పరిశీలించాల్సి ఉంది.శరీరంపై తీవ్రమైన దద్దుర్లు ఉంటే,వారు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

## ఎమ్మెల్సీగా కోదండరాం ఎంపిక పట్ల హర్షం



వలిగొండ ఆగస్టు 16 (నిజం చెపుతాం)

తెలంగాణ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఉద్యమకారుల ఆశాజ్యోతి ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ఎంపిక కావడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ శుభాకాంక్షలు తెలిపారు. కోదండ రాముకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉద్యమకారుల ఫోరం అభినందనలు తెలిపింది. ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పూర్తిగా మద్దతిస్తుందని, అలాగే ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు కూడా వెంటనే అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రైతు బాంధవుడు ముఖ్యమంత్రి..డొంకెన గణేష్ గౌడ్



యాదగిరిగుట్ట, ఆగస్టు16(నిజంచెపుతాం)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు అని మండల యువజన కాంగ్రెస్ నాయకులు, డొంకెన గణేష్ గౌడ్ అన్నారు.శుక్రవారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మడమ తప్పదని మరోసారి నిరూపించామని.తెలంగాణ ఉద్యమ సమయంలో తల్లి సోనియాగాంధీ తెలంగాణ ఇస్తానని హామీ ఇచ్చిందని చారని గుర్తు చేశారు.శాసనసభ ఎన్నికల ముందు ఈ వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ 2 లక్షల రుణమాఫీ హామీ ఇచ్చారని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రుణమాఫీ చేసామని అన్నారు.నియోజకవర్గ ప్రజల తరఫున బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీర సారపు యాదగిరి గౌడ్, కానుగు బాలరాజు గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్ కు మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డొంకెన బాలరాజు, పాండు,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అష్టలక్ష్మి మందిరంలో శ్రీ వరలక్ష్మి వ్రతాలు




మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 16 (నిజం చెపుతాం)

శ్రావణమాసం శుక్రవారం సందర్భాన్ని పురస్కరించుకొని, రైల్వే కాలనీ శ్రీ అష్టలక్ష్మి మందిరంలో శుక్రవారం శ్రీ వరలక్ష్మి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులు సామూహికంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.ఈ వ్రతాలలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు, కార్యదర్శులు అయిన గుండ శ్రీనివాస్, గుడుగుంట నరేందర్, మట్టయ్య సోమన్న, పందిరి సత్యనారాయణ, జగన్నాధ రావు, జానకిరాముడు, రవి కిరణ్, విక్రం, వెంకన్న, అంజిబాబు, అరుణ, భాగ్యలక్ష్మి, పద్మ, చంద్రకళ, కళ్యాణి, భవాని, శారద తదితరులు పాల్గొన్నారు.అనంతరం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులు, మహిళలు తాము పాల్గొనిన వ్రతాలు పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా పారిశ్రామికవేత్త చెల్మెడి వెంకటేష్ జన్మదిన వేడుకలు



రాజాపేట,ఆగష్టు16 (నిజంచెపుతాం)

ప్రముఖ పారిశ్రామికవేత్త చెల్మెడి వెంకటేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజపేట మండల కేంద్రం గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి వెంకటేష్ కి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర నాయకులు గుంటి మధుసూదన్ రెడ్డి , ఎర్ర గోకుల జస్వంత్, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో వాజ్పాయ్ వర్ధంతి



మునుగోడు ఆగస్టు 16 నిజం చెబుతాం, మునుగోడు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్.జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ హాజరన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల క్రాంతి కుమార్, ఎర్రబెల్లి శంకర్ రెడ్డి, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పందుల నరేష్, పంతంగి వెంకన్న, పోల వెంకటేశ్వర్లు, మేడి శెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో ఘనంగా శ్రీ వరలక్ష్మీ వ్రతం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 16 (నిజం చెపుతాం)

ఈరోజు శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో శ్రీ వరలక్ష్మీ వ్రతం ఘనంగా జరిగింది. ఈ వ్రతంలో అనేక మంది మహిళలు పాల్గొని ఆ దేవిని పూజించారు. ఆలయ పూజారి శ్రీ వినయ్ అయ్యగారు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ బండి యాదగిరి రెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ చల్ల వెంకన్న గారు ప్రత్యేకంగా హాజరయ్యారు. వారి సమక్షంలో ఈ వ్రతం మరింత ఘనతతో కొనసాగింది.ఈ కార్యక్రమం స్థానికుల భక్తి, విశ్వాసాల ప్రతిబింబం గా నిలిచింది. అలంకరణ, పూజా కార్యక్రమాలు శ్రద్ధగా నిర్వహించబడ్డాయి. ప్రత్యేక ఆహ్వానితులు కౌన్సిలర్ల హాజరుతో వ్రతానికి మరింత ప్రాధాన్యత చేకూరింది. భక్తులంతా పూజా కార్యక్రమంలో పాల్గొని, తమ కుటుంబానికి, సమాజానికి శ్రేయస్సు కలుగాలని ప్రార్థించారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా సమగ్రమైన రోడ్డు నెట్వర్క్ ను రూపొందించండి

**బ్లైండ్ టర్నింగ్స్, ప్రమాదపు మూలమలుపులు, బ్లాక్ స్పాట్స్ లను గుర్తించి ప్రమాదాల నిర్మూలనకు వెంటనే చర్యలు చేపట్టండి**

**రోడ్డు నెట్వర్క్ అభివృద్ధికి పంచవర్ష ప్రణాళిక**

**ఇప్పటికే మనుగడ లో ఉన్న గ్రామపంచాయతీ భవనాల మరమ్మతులకు ఎస్టిమేషన్స్ రెడీ చేయండి....పంచాయతీరాజ్ అధికారులతో శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు**



మునుగోదు ఆగస్టు 16 (నిజం చెబుతాం): మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధికి సంబంధించి రోడ్డు నెట్వర్క్ రూపొందించాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఇప్పటివరకు మనుగడ లో ఉన్న రోడ్లు ఎన్ని... ఇప్పటివరకు ఎన్ని రోడ్లకు ప్రపోజల్స్ పంపించారు... కొత్తగా ఇంకా ఎన్ని కిలోమీటర్ల మేర రోడ్లను నిర్మించాలి.. పంచాయతీ రాజ్ నుండి రోడ్లు మరియు భవనాల రోడ్లు గా మార్చే రోడ్లు ఎన్ని ఉన్నాయి...అనే అంశాలపై క్షుణ్ణంగా సమగ్రంగా పరిశీలన చేశారు... కొత్తగా నిర్మాణం చేపట్టబోయే రోడ్డు మార్గాల తో పాటు, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్డు మార్గాలలో బ్లైండ్ టర్నింగ్స్, ప్రమాదపు మూలమలుపులు, బ్లాక్ స్పాట్స్ లను గుర్తించి ప్రమాదాల నిర్మూలనకు వెంటనే చర్యలు చేపట్టాలని, వాటికి సంబంధించిన నిధుల ఎస్టిమేషన్స్ ను వెంటనే రూపొందించాలని ఆదేశించారు...ఈ ఐదు సంవత్సరాలలో నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్డు కనెక్టివిటీని అభివృద్ధి చేయడానికి సమగ్రమైన ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాలని అధికారులను కోరారు...

రోడ్లతోపాటు పంచాయతీరాజ్ పరిధిలో ఉన్న కొత్తగా నిర్మించబోయే గ్రామపంచాయతీ భవనాలు, సబ్ సెంటర్స్, అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణంలో డోర్లు, దోమలు రాకుండా మెష్ తో కూడిన కిటికీలు, బాత్రూంలు నాణ్యతతో నిర్మించాలని,, అన్ని భవనాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలన్నారు... ఇప్పటికే మనుగడ లో ఉన్న గ్రామపంచాయతీ భవనాల మరమ్మత్తులకు ఎస్టిమేషన్స్ రెడీ చేయాలని ఆదేశించారు...

## నల్గొండలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 16 (నిజం చెపుతాం)

నల్గొండ పట్టణంలో ఈ రోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ గారి నాయకత్వంలో భారీ నిరసన చేపట్టారు. ఈ నిరసనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి కే.టి. రామారావు (కేటీఆర్) చేసిన మహిళలపై అనుచిత వ్యాఖ్యలతో విభేదిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, మహిళలపై చేసిన ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజా ప్రతినిధులు చేయడం అనాగరికమని, ముఖ్యంగా మహిళలను కించపరచడం అసహ్యకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు. నిరసన కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్ కాస్త విఘాతం చెందింది. ఈ ఘటన ప్రజల్లో పెద్ద చర్చకు దారి తీసింది, ముఖ్యంగా రాజకీయ వర్గాలలో. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై వివిధ పార్టీల నాయకులు స్పందిస్తున్నారు, ఇది రానున్న రోజుల్లో మరింత వివాదాస్పదం కావచ్చు.

## అటల్ బిహారీ వాజ్పేయికి నివాళులర్పించిన బజాపా నాయకులు



ఆలేరు ఆగస్టు 16 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోనీ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారి వాజపేయ్ వర్ధంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నంద గంగేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు గౌడ్,పట్టణ ఉపాధ్యక్షులు అయిలి సందీప్,పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు పూల హనుమంతు,జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్,సీనియర్ నాయకులు పులిపలుపుల మహేష్,పగడాల శ్రీనివాస్,పత్తి రాములు,పడమటి స్వామి,సోషల్ మీడియా కన్వీనర్స్ దాసి మహేష్,కటకం వెంకటేష్ బీజేవైఎం నాయకుడు మైదం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీ వాస్తవ్యులను పరామర్శించిన నేతలు




మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 16 (నిజం చెపుతాం)

ఇందిరమ్మ కాలనీ వాస్తవ్యులు నేర్మటి వెంకటరెడ్డి, కొట్ట ఆంజనేయులు గారికి నిన్న జరిగిన ప్రమాదంలో గాయపడగా, ఈరోజు వారిని శ్రీనివాస రాజు హాస్పటల్ లో పరామర్శించారు. వారితో పాటు ఎమ్మెల్యే బిఎల్ఆర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణు గోపాల్ రెడ్డి కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి , కాలనీ కాంగ్రెస్ కార్యకర్తలు, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారికి ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన...బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని 78 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు యాదాద్రి భువనగిరి జిల్లాకు మొదటి సారి విచ్చేసిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి వారిని సాదరంగా ఆహ్వానిస్తూ...స్థానిక భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి ఆయనకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ తరుపున స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మునుగోడును అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ**



సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 16(నిజం చెపుతాం):మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనకు ఎదురు నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలకపాత్ర వహించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నాడని తెలంగాణలో శక్తివంతమైన నాయకులు కోమటిరెడ్డి బ్రదర్స్ తెలంగాణ ప్రభుత్వ నాయకత్వంలో తమదైన ముద్ర వేశారని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ దర్శనానికి వెళ్లిన రాజపేట పాడి రైతులు



రాజపేట,ఆగస్టు 16( నిజం చెపుతాం)

రాజాపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం పాడి రైతులు శుక్రవారం మెదక్ జిల్లా లోని ఏడుపాయల వన దుర్గమ్మ దేవాలయానికి విహారయాత్రగా బయలుదేరారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్,మాజీ చైర్మన్లు గాండ్ల నర్సింగరావు, కాకల్ల ఉపేందర్, చలమలపల్లి లక్ష్మణ్,చెల్మేడి వెంకటేష్,డైరెక్టర్లు గుర్రం విజయలక్ష్మి,మేక రమేష్,సిగుళ్ళ సిద్దులు, నాగరాజ్, మేక మల్లేశం,ఎర్ర గోకుల మల్లేశం,అమ్మపురం పద్మ ఐలయ్య, కోయ యాదగిరి,రైతులు విహారయాత్రకు వెళ్లిన వారిలో ఉన్నారు.

## ఉద్యమ కారుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి



ఆలేరు ఆగస్టు 16 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోనీ స్థానిక రహదారి బంగ్లాలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్ మాదిగ,మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగళ్ల రమేష్ మాదిగ లు హాజరై మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా ఉద్యమంలో పోరాడి జైలు పాలైన కుటుంబాలను ప్రభుత్వం మొదటి స్థానం కల్పించాలని కోరారు.అలాగే పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూములు దళారుల చేతులలో నుండి లబ్ధిదారులకు చేరే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని,రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో రాష్ట్రంలోని మాదిగల అస్తిత్వాన్ని పెంపొందించుకునే దిశగా నిర్మాణాలు ఉండాలని జాతి ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శిగుర్రం మహేందర్,వెల్మజాల యాదయ్య,ఆలేరు మండల అధ్యక్షులు బైరపాక సురేష్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు వడ్లకొండ శ్రీకాంత్, తుర్కపల్లి మండల ఇన్చార్జ్ మోత్కుపల్లి రవి, పోచంపల్లి మండల అధ్యక్షులు వడ్డేపల్లి యాదగిరి, కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం



ఆలేరు ఆగస్టు 16 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ కనకదుర్గ మాత ఆలయంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య శుక్రవారం నాడు అన్నదానము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు,ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్ పాల్గొన్నారు.వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

# బునాదిగాని కాల్వ పనులు పూర్తిచేసి, గోదావరి జలాలను అందించాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 16(నిజం చెపుతాం)

బునాదిగాని కాల్వ పనులను పూర్తి, చేసి గోదావరి జాలాలను అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం రోజున,బునాదిగాని కాల్వ పనులు పూర్తిచేసి గోదావరి జలాలు అందించాలని, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మోత్కూర్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించగా అఖిల పక్ష నాయకులు పాల్గొనగా మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశనికి ముఖ్య అతిధిగా కల్లూరి మల్లేశం గారు పాల్గొని మాట్లాడుతూ....బీబీనగర్ మండలం మక్తనాంతారం నుండి మొదలైన ఆ బునాదిగాని కాల్వ ధర్మారం వరకు దాదాపు 98 కిలోమీటర్లు, ఇప్పటి వరకు 54 కిలోమీటర్లు పూర్తి అయిందని, ఇంకా 44 కిలోమీటర్లు కావలసిఉంది అన్నారు. 448 ఎకరాల భూ సేకరణకు ఇంకా కాల్వ పూర్తి కావడానికి ఇంకా 106 ఎకరాల భూసేకరణ కావలసిన ఉందని అన్నారు. కాల్వను త్వరగా పూర్తి చేసి, బస్వాపురం ప్రాజెక్ట్ ద్వారా అనుసంధానం చేసి,గోదావరి నీరు అందించాలని,కాల్వ సాధన కోసం,వచ్చే నెల మొదటి వారంలో ధర్మారం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,అఖిల పక్ష నాయకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అవిశెట్టి ఐల్లుమల్లు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు,దడిపల్లి ప్రభాకర్,మెతుకు అంజయ్య,పిట్టల చంద్రయ్య, పైళ్ల రామ్ రెడ్డి, కొంపల్లి గంగయ్య, కందుకూరి నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 16 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం స్థానిక చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పట్ల అనుచితంగా మాట్లాడీ మహిళమణులను కించపరుస్తూ బస్ లలో బ్రేక్ డాన్సులు,రికార్డింగ్ డాన్స్ లు చేయండి అంటూ అత్యంత ఆవహేళన గా మాట్లాడిన కేటీఆర్ దిష్టి దుబ్బను చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ,మండల అధ్యక్షులు ఏపూరి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు మందుధుగుల బాలకృష్ణ,ఉప్పల నాగరాజ్,అంతటి స్వామి,బద్దుల యాదగిరి,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఊ

## నర్సాపురం గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్



పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి డ్రైడేను పక్కగా నిర్వహించాలని ఆదేశాలు

రాజాపేట,ఆగస్టు16( నిజంచెపుతాం) వర్షాకాలం కావడంతో పారిశుద్య చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పనులు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు.శుక్రవారం నర్సాపూర్ గ్రామంలో డ్రైడే పనులను పరిశీలించారు.నర్సరీని చూసి ప్రైమరీ బెడ్ లకు సంబంధించి ఖాళీగా ఉన్న సంచులలో తిరిగి మొక్కలు పెంచాలని సూచించారు. పల్లె ప్రకృతి వనం మొత్తం తిరిగి చెట్లను పరిశీలించారు. గ్రామంలో చేపట్టిన అవెన్యూ ప్లాంటేషన్ లో గ్యాపులు ఉన్నచోట తిరిగి పెద్ద మొక్కలు నాటాలని సూచించారు. సిగ్రిగేషన్ షెడ్ లో వర్మి కంపోస్టు తయారీని పరిశీలించారు. తయారైన వర్మి కంపోస్టును తిరిగి నర్సరీలో, ప్లాంటేషన్ మొక్కలకు ఎరువుగా వాడుతున్నట్లు ఎంపీడీవో నాగవేణి వివరించారు. వర్షాకాలం నడుస్తున్నందున పారిశుద్య పనులు నిరంతరం చేపట్టాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పనులు చేపట్టాలని, నీటి గుంతలు లేకుండా, నీరు నిల్వ కాకుండా చూడాలని, దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమృత్ సరోవర్ ప్రాజెక్టు కింద చేపట్టిన చెరువు కూడికతీత పనులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగవేణి, మండల పంచాయతీ అధికారి కిషన్, పంచాయతీ సెక్రెటరీ పవన్ ఉన్నారు.

# ఈ చాముల కిరణ్ కుమార్ రెడ్డికి గజపత్రం అందజేసిన అఖిలపక్ష కమిటీ



ఆలేరు ఆగస్టు 16 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వైఎస్ఎన్ గార్డెన్ వద్ద భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధన కోసం తమ వంతు కృషి చేయాలని అఖిలపక్ష కమిటీ తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగినది.అలాగే ఆలేరులో ఎక్స్ప్రెస్ ట్రైన్ల హాల్టింగ్ ఒకటి1 దక్షిణ ఎక్స్ప్రెస్స్ 2 మచిలీపట్నం ఎక్స్ప్రెస్ 3 పద్మావతి ఎక్స్ప్రెస్ 4 పుష్పుల్ రెండవ ట్రిప్ ఆలేరు లో నిలుపుదల కోసం తమ వంతు కృషి చేయాలని అఖిలపక్ష కమిటీ తరపున రెండవ వినతిపత్రం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపు నూరి వీరేశం,కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్,మొరిగాడి శేఖర్,చెక్క వెంకటేష్,ఎండి.సలీం,కామెడీకారి అశోక్,సముద్రాల సత్యం,కెమిడి ఉప్పలయ్య,కల్లెపు అడవయ్య,పంగ రవి,బాంబే రవి,బి.కుమార్ మంచన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో తెలంగాణ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు సమావేశం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 16 (నిజం చెపుతాం)

ఈరోజు నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్లో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మిర్యాలగూడ రైస్ మిల్ డీసీఎం డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు మాల మహానాడు, తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నాగటి జోసెఫ్ మౌర్య, యూనియన్ ప్రధాన కార్యదర్శి జాల మారయ్య మార్క్, గుర్రంపోడు హాలియా నార్కట్ పల్లి చిట్యాల యూనియన్ నాయకులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశం ద్వారా ట్రాన్స్పోర్ట్ సెక్టార్లోని ప్రధాన సమస్యలు, అవసరాలు, మరియు అభివృద్ధి అవకాశాలను సవరిస్తూ చర్చ జరిగింది. సంఘం సభ్యులు తమ అభిప్రాయాలను మరియు సమస్యలను వివరించారు, సమర్థమైన పరిష్కారాలను సూచించారు. ఈ సమావేశం సెక్టార్లో సహకారం, సమన్వయం మరియు సామూహిక చర్యల అవసరాన్ని కొరుచేసింది.

## జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా బానోత్ లక్ష్మీ నియామకం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 16(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా భువనగిరి పట్టణ ఎ రిది, లోని బంజారాహిల్స్ కాలనీకి చెందిన,బానోత్ లక్ష్మీ బాయిని నియామకం చేస్తూ...ఆమెకు నియామక పత్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ సంధర్భంగా బానోత్ లక్ష్మీబాయి మాట్లాడుతూ...గతంలో కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు ఇవ్వడం జరిగింది. నేను నాకు ఇచ్చిన ఈ బాధ్యతను స్వీకరిస్తూ.. పార్టీకి పట్టుకోమ్మ లాగా పూర్తీ స్థాయిలో పని చేస్తానని అన్నారు. ఈ నియామకానికి సహకరించిన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్యకు,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి,రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్(టీపిసిసి,డెలిగేట్),రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షలు కూర వెంకటేష్.కళ్య స్వాతి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముహమ్మద్ అబేద్ అలి,ముహామ్మద్ మజ్హార్, బెండె శ్రీకాంత్ ఓ.బి.సి రాష్ట్ర నాయకులు, యం.అచ్చాలు,పట్టణ మహిళా బ్లాక్ అధ్యక్షురాలు.చిన్నా బత్తిని స్వరూపరాణి, శ్రీలత,ధర్మారెడ్డి,గుజ్జ రంజిత్,పట్టణ కౌన్సిలర్లు,జిల్లా నాయకులు,పట్టణ నాయకులు,అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కోదండరాం ఎంఎల్సీగా ఎంపిక కావడం పట్ల హర్షం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 16 (నిజం చెపుతాం)

తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, తెలంగాణా జెపిసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ఎంఎల్సిగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేయడం పట్ల తెలంగాణా జేఏసీ నాయకులు మాలోత్ దశరథ్ నాయక్ లు హర్షం వ్యక్తం చేశారు.

శుక్రవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద వారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను మలిదశ ఉద్యమంలో ప్రజల వద్దకు తీసుకెళ్లి, తెలంగాణ ప్రజలందరూ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యేలా పాటుపడి రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను కోదండరాం నెరవేర్చారని అన్నారు. శాంతియుత మార్గంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన కోదండరాంకు ఎంఎల్సి ఎంపిక చేయడం, ఉద్యమకారులను గుర్తించడం లాంటిదేనని పేర్కొన్నారు. కోదండరాం భవిష్యత్తులో మంత్రి పదవీ ఇవ్వాలని కోరారు. తద్వారా ఉద్యమకారులను గుర్తించినట్లు ప్రజలు అర్ధం చేసుకుంటారని అన్నారు. ఎంఎల్సిగా ఎంపిక చేసేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మారం శ్రీనివాస్, మాడుగుల శ్రీనివాస్, అంజయ్య, జయరాజు, సైదులు, సురేందర్ రెడ్డి, మక్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వెంకంబావి తండాలో కబడ్డీ పోటీలు



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 16 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం వెంకం భావి తండాలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు.కబడ్డీ పోటీలో 1 మొదటి విజేతకు పానుగోతు బాలు నాయక్ 2001,రూపాయలు,2 రెండవ విజేతకు 1000,ఒక వెయ్యి రూపాయలు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో కరంటోత్ రమేష్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆలేరుకు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేసిన సేవలు ఆదర్శనీయం**

**బీఆర్ఎస్ అధ్యక్షులు సట్టు తిరుమలేష్**



రాజాపేట, ఆగస్టు16(నిజంచెపుతాం)

తెలంగాణ రాష్ట్రంలోనే ఆలేరును నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఎంతో తీర్చిదిద్ది ప్రజల సమస్యల పరిష్కారంలో నిరంతరం శ్రమించిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సేవలు ఆదర్శనీయమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. శుక్రవారం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను రాజపేటలో ఘనంగా నిర్వహించారు.మాత్మ గాంధీ కూడలి వద్ద భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు తిరుమలేశా ఆధ్వర్యంలో జరిపారు. ఈ సందర్భంగా తిరుమలేశ ఇతర బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆలేరు తొలి మహిళా శాసనసభ్యురాలు తెలంగాణ ఉద్యమ రుద్రమదేవి ప్రతి అడుగు జనం కోసం ప్రతి క్షణం ప్రగతి కోసం నిస్వార్ధ రాజకీయాలకు మారుపేరు ఆలేరు ముద్దుబిడ్డ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అని జన్మదిన సందర్భంగా మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కుటుంబాలలో రైతులలో ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. మండల పార్టీ ఆధ్వర్యంలో రాజపేట మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, చెడదీపు అంబబాయి, జాల మాజీ సర్పంచ్,సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్, పుట్టగూడెం మాజీ సర్పంచ్ దేవి రాములు నాయక్, మాజీ సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్ర గోకుల జస్వంత్, సందెల వెంకటేష్, ఆకిరెడ్డి నరసింహులు, బెడిదే వీరేశం,పల్లె సంతోష్ గౌడ్,మోత్కుపల్లి బాలకృష్ణ, ఎండి కరీం తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

**- మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు**



చింతపల్లి ఆగస్టు 16 నిజం చెపుతాం

స్థానిక ఎన్నికలకు సిద్ధమై కమ్యూనిస్టు పార్టీ సత్తా చాటాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో శుక్రవారం కమ్యూనిస్టు పార్టీ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రాజెక్టుల పేరుతో వేలకోట్ల దోపిడీ జరిగిందని విమర్శించారు. వేలకోట్ల అప్పులు చేసి ప్రజలపై భారం మోపిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాబోయే కాలంలో కనుమరుగవడం ఖాయం అన్నారు. నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించాలన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలన్నారు. కారణాలేవైనప్పటికీ షరతుల్లేని రుణమాఫీని రైతులకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీ పథకాలను త్వరగా అమలు చేసి, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలను అందించాలన్నారు. ప్రభుత్వాల ఏవైనాప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడేది కమ్యూనిస్టులేనన్నారు. భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించబోయే పోరాటాలలో ప్రజలంతా భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. తదనంతరం 9మంది మండల పార్టీ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, పల్లపు లక్ష్మయ్య, మల్లోజు శేఖరాచారి, శంషుద్దీన్, నరసింహ, వీరయ్య, వెంకటయ్య, బుచ్చయ్య, భారతమ్మ, పాప, యాదయ్య, జితేందర్, రామకృష్ణ, సైదులు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ మెడల్ ను సాధించిన కాట్రగడ్డ శ్రీనివాసును ఘనంగా సత్కరించిన విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుమల శ్రీనివాస్



చౌటుప్పల్,ఆగస్టు16 (నిజంచెపుతాం)

చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై కాట్రగడ్డ శ్రీనివాస్ ఇండియన్ పోలీస్ మెడల్ ను గోల్కొండ కోటలో జరిగిన 78వ స్వాతంత్ర్య వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించినారు.ఈ సందర్భంగా విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్బంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు అందోజు నాగభూషణము మాట్లాడుతూ.. వృత్తినే దైవంగా బావించి వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడం ద్వారా ఈ గుర్తింపు వచ్చిందని,భవిష్యత్తు లో మరెన్నో గుర్తింపులు రావాలని కాంక్షించారు గ్రామీణ గ్రంథాలయ ఉద్యమకారులు,విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ మరియు గాంధీగుడి పూజారి జ్యోతిష్య నిపుణులు కూరెళ్ళ నరసింహాచారి లు కాట్రగడ్డ శ్రీనివాస్ నివాసంలో ఆయనకు ఆత్మీయ సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మందకృష్ణ మాదిగ ను సన్మానించిన చౌటుప్పల్ ఎమ్మార్పీఎస్ నాయకులు



చౌటుప్పల్,ఆగస్టు16 (నిజంచెపుతాం):

గత 30 సంవత్సరాలుగా మాదిగ జాతి హక్కుల కోసం దండోరా ఉద్యమాన్ని స్థాపించి అనేక కుల సంఘాలకు దిక్సూచిగా నిలిచి గుండె జబ్బుల,వికలాంగుల, వృద్ధుల,వితంతువుల కోసం అనేక మానవీయ పోరాటాలు చేసిన గొప్ప మానవతావాది దండోర ఉద్యమ చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోర్టు ద్వారా విజయం సాధించిన పెట్టిన మాదిగల మహాత్ముడు మానవతావాది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ను హైదరాబాద్ లో వారి నివాసం వద్ద ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా లింగస్వామి మాదిగ మాట్లాడుతూ మాదిగ అమరవీరులకు,ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులకు ఈ సమాజంలో గత 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమకి మద్దతు తెలిపి సహాయ సహకారాలు అందించిన వారందరికీ ఈ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయం అంకితం చేస్తున్నట్లు తెలుపారు. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోమ్మార్పీఎస్ నాయకులు.

బోయ సంపత్, తూర్పుంటి వంశీ, బోయ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సంగమం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ తనికెళ్ళ భరణి కి ఘన సన్మానం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 16 (నిజం చెపుతాం)

యస్ ఆర్ యూనివర్సిటీ వారి గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఆగష్టు 15గురువారం.సాయంత్రంసినీ సాంస్కృతిక రంగ ప్రముఖులు మరియు సినీ అభిమానులు వారి శిష్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు రాం గోపాల్ వర్మ, మంజు భార్గవి, నటి యాంకర్ ఝూన్సీ, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ తో పాటు వారి కుటుంబ సభ్యులు వందలాది మంది అభిమానులు, సినీ కళాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శిఖరం ఆర్ట్స్ థియేటర్ గొల్ల కృష్ణ మరియు డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మిర్యాలగూడ తనికెళ్ళ భరణి గారిని ఘనంగా సన్మానించారు.

మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ డాక్టర్ శ్రీ తనికెళ్ళ భరణి గారిని సన్మానించడం గర్వంగా ఉందని అన్నారు.

## చౌటుప్పల్ మండలం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



అధ్యక్షులుగా బండమీది ఎల్లయ్య

చౌటుప్పల్,ఆగస్టు16 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు వెన్ రెడ్డి రాజు,అధ్యక్షులు బండమీది ఎల్లయ్య, ఉపాధ్యక్షులు ఎండి సలీం పాషా ఖాన్, భావన గోని శ్రీను, ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, కార్యదర్శి ఎండి నహీం,ఏచూరి అనిల్ కుమార్,కోశాధికారి ఆనగంటి లింగస్వామి, ఎండి సలీం పాషా,ప్రచార కార్యదర్శి ఆరుట్ల గణేష్, సలహాదారులు మాందోరి గాలయ్య,ఊదరి నరసింహ,కత్తుల నరసింహ,కొమ్ము కిష్టయ్య,కార్యవర్గ సభ్యులు చెన్న గోని శివ, మాందోరి మహేష్,బద్రి నరసింహ,ఎర్ర శంకరయ్య,ఎస్కే జావేద్,లక్కారం ప్రవీణ్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బండమీది ఎల్లయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## " ప్రొఫెసర్ కోదండరాం ప్రమాణ స్వీకారం పట్ల హర్షం

**ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ**



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 16 నిజం చెపుతాం

తెలంగాణ సకల జనసేనని, తెలంగాణ శాసనమండలి సభ్యునిగా ప్రొఫెసర్ కోదండరాం శుక్రవారం 16-08-2024, ఉదయం 10.00గంటలకు శాసనమండలిలో ప్రమాణ స్వీకారం చేయడం అభినందనీయమని ఉద్యమకారుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు కావాలని కోర్టులో ఎన్ని కుట్రలు పన్నిన, అంతిమ విజయం ధర్మమే గెలిచిందని అన్నారు. శాసనమండలిలో ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాం, ప్రమాణ స్వీకారం చేయడంతో తెలంగాణ ఉద్యమకారులు, పేద ప్రజల సమస్యలు పరిష్కారం కాగలుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనితో తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తలు ఉద్యమకారులు ,రిటైర్డ్ ఉద్యోగస్తులు ,మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## భారతరత్న మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పార్టీ



సూర్యాపేట్ ఆగస్టు 16 నిజం చెవ్ుతా%శీ% న్యూస్ కార్యాలయంలో జిల్లా నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించినబిజెపి రాష్ట్ర నాయకులుసంకినేని వరుణ్ రావు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కీషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబీద్, జిల్లా సీనియర్ నాయకులు రంగరాజు రుక్మారావు, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, జిల్లా నాయకులు నూకల శైలేందర్, కందాల భాస్కర్, జోగం సాయి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి పై దాడిని చూసి.. షాక్ గురై బాలిక పావని మృతి



డి కొత్తపల్లిలో అలుముకున్న విషాదఛాయలు,

దాడుల సంస్కారంతో అమాయక ప్రాణాలు బలి... ఈ పాపం ఎవరిదో..?

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 16 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలో భూతగాదాలతో వ్యక్తిపై కర్రలు, రాడ్లతో దాడితండ్రిపై దాడి చేస్తుండగా చూసి షాక్ గురై అక్కడే మృతి చెందిన కూతురు కాసం పావని (14)

కాసం సోమయ్యపై విచక్షణ రహితంగా దాడి చేసిన కడారి సైదులు, కడారి సోమయ్య, కాసం కళింగం కలి కలిసి విచక్షణారహితంగా తండ్రి పై దాడి చేసిన సంఘటన చూసి నవ్వరాబోయి షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది..కూతురు మృతదేహంపై పడి రోదించిన తండ్రి, కుటుంబ సభ్యులు...

దాడి చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపిన సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై ఐలయ్య.. జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిల విచారణ జరిపి ,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు, స్థానిక గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ముత్యాలమ్మ పండుగ ఘనంగా నిర్వహించుకోవాలి

- గ్రామదేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతి
- ముత్యాలమ్మ తల్లికి సల్ల గూడు అందిస్తున్న మాజీ సర్పంచ్ యర్నేని కుసుమా బాబు



కోదాడ, ఆగస్టు 16 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణ ప్రజలు ఆదివారం జరిగే ముత్యాలమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమా బాబు అన్నారు. శుక్రవారం ముత్యాలమ్మ పండుగకు ముందు సాంప్రదాయంగా అమ్మవారికి సమర్పించే చల్లగుడు నైవేద్యాన్ని ఆమె భక్తిశ్రద్ధలతో అందజేసి మాట్లాడారు. గ్రామదేవతల ఆశీస్సులతోనే పాడిపంటలు పండి ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఆమె అన్నారు.గ్రామ దేవత లను ఆరాధించడం మన సంస్కృతి అన్నారు.ఈ కార్యక్రమంలో రావెళ్ళ కృష్ణారావు చలిగంటి రామారావు స్థానికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సగం మంది రైతులకే రుణ మాఫీ చేసింది



బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 16 నిజం చెపుతాం

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పిన మాటలకు చేసే పనులకు పొంతన లేదని రైతాం గానికి కొండంత రుణ మాఫీ చేస్తామని గోరంతచేశారని.. మూడువిడుతలుగా చేసిన రుణ మాఫీ సగం మంది రైతులకు కాలేదని ప్రభుత్వం చెపుతున్న మాటల్లోనే తెలుస్తుందని.. 42వేల మంది రైతులకు 31లక్షల కోట్లు మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేడు 3విడతల్లో చేసిన రుణ మాఫీ 22వేల మంది రైతులకు 19వేల కోట్లు మాత్రమే చేసిందని అధికారిక లెక్కలు చెప్పుతున్నాయి.. ఇలాంటి అబద్దపు ఆర్భా టాల మోసాలతో ప్రజలను మభ్యపెట్టి చేసే పాలన ఎంత కాలం మనుగడ సాగించ లేదని ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నైజాన్ని గుర్తించారని.. ప్రజలకిచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి కూడ ఈ ప్రభుత్వం నెరవేర్చలేదనే విషయ్యాన్ని గ్రహించారని త్వరలో తిరుగుబాటు చేస్తారని అన్నారు.. ఏ ఒక్క వర్గాన్ని వదలకుండా వృద్ధులు. మహిళలు.. యువకులు విద్యార్థులు ఉద్యోగులు నిరుద్యోగులు. రైతులు అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి భవిష్యత్ లో తగిన శాస్తి చేసే విధంగా బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ నాయకత్వం లో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చే దిశగా పాలన చేయాలని కోరారు.

## మున్సిపల్ ఉద్యోగులు అవార్డులు పొందడం అభినందనీయం మాజీ సర్పంచ్ యర్నేని- రాష్ట్రస్థాయి అవార్డులు పొంది కోదాడ మున్సిపాలిటీ ఆదర్శంగా నిలపాలి-

**స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవా పురస్కారాలకు పొందిన కోదాడ మున్సిపల్ ఉద్యోగులకు మాజీ**

**సర్పంచ్ ఎర్నేని బాబు ఆధ్వర్యంలో ఘన సన్మానం-**




కోదాడ, ఆగస్టు 16 (నిజం చెపుతాం)

కోదాడ మున్సిపల్ ఉద్యోగులు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు పొందడం అభినందనీయమని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో కోదాడ మున్సిపాలిటి నుండి ఉత్తమ సేవా పురస్కారాలు పొందిన శానిటరీ ఇన్స్పెక్టర్ పి యాదగిరి, బిల్ కలెక్టర్లు టి శివప్రసాద్, రంగాచారి అనంతలక్ష్మి స్వీపర్ కొమ్ము నాగేశ్వరరావు ట్రాక్టర్ డ్రైవర్ మహబూబ్ పాషా లను అభినందించి మాట్లాడారు. విధులను అంకితభావంతో నిర్వహించడం వల్లే అధికారులు వారి సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా ఉద్యోగులు సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేసి అవార్డులు పొందాలన్నారు. అవార్డులు పొందిన ఉద్యోగులు భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో అవార్డులు పొంది కోదాడ మున్సిపాలిటీకి పేరు తేవాలన్నారు. నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ అవార్డులు పొందిన ఉద్యోగులను అభినందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు .అనంతరం పూల మాలలు శాలువా, మెమోంటో లతో అవార్డు గ్రహీత లను ఘనంగా సన్మానించారు.అనంతరం అభినందన పొందిన ఉద్యోగులు మాట్లాడుతూ తమ సేవలను గుర్తుంచుకొని మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ప్రత్యేకంగా అభినందనలు తెలపడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు రావేళ్ళ కృష్ణా రావు, పారా వెంకటేశ్వర్లు, వంటిపులి రమా శ్రీనివాసు నెమ్మది దేవమణి ,ఖాజా మైనోద్దీన్, సింగారెడ్డి,అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రావుల పెల్లిలో ఎస్సీ, ఎస్టీ కేసు పై డిఎస్పి రవి విచారణ.

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 16 నిజం చెపుతాం




తేదీ 5/8/2024 రోజున లకావత్ సురేష్ తండ్రి సీతారాములు, కులం : లంబాడా,మానపురం గ్రామం ఫిర్యాదు చేసినది ఏమనగా అతను గత నాలుగు సంవత్సరాలుగా రావులపల్లి శివారులోని విజయ్ కుమార్ అనే వ్యక్తి యొక్క వ్యవసాయ భూమిని కౌలుకు చేస్తుండగా, అట్టి భూమిని విజయ్ కి అమ్మిన వ్యక్తులైన గట్టు సోమయ్య ,అతని కుమారుడు గ ట్టు శ్రీకాంత్, తేదీ 4/8/2024 రోజున అక్రమంగా ఆ భూమిలోకి ప్రవేశించి అతనిని కులం పేరుతో లంబాడి లంజాకొడకా ఈ భూమి ఎవరిది రా నువ్వు చేస్తున్నావ్ అని చెప్పి, పత్తి పంటను పీకి వేసినారు. ఇట్టి విషయంపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినది . ఈ కేసులో డిఎస్పి రవి శు క్రవారం రోజున రావులపల్లి విచారణ చేపట్టారు . జరిగిన సంఘటనపై జిల్లా అధికారులకు నివేదిక పంపనట్లు తెలిపారు. ఆయన వెంట తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరి రైతులకు సకాలంలో మినుములు,రాజ్మా చిక్కుళ్ళు అందించాలి సిపిఐ డిమాండ్

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా



అల్లూరి సీతారామరాజు జిల్లాలోనీ గిరిజన రైతులందరికీ సకాలంలో మినుములు,రాజ్మా విత్తనాలు పంపిణీ జరిగేలా చూడాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంకిపాటీ సత్తిబాబు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని గిరిజన ప్రాంతంలోని గంజాయి నిర్మూలన ధైర్యంగా పనిచేసే ఈ కూటమి ప్రభుత్వం సకాలంలో వ్యవసాయ రైతులందరికీ వరివిత్తనలు అందించినట్టుగానే గిరి రైతులకు మినుములు,రాజ్మా చిక్కుళ్ళు విత్తనాలు ఈ సమయములో అందివ్వాలని రైతుల కోరుతున్నారని వారి కోరికనుసారం తక్షణమే రాజ్మా విత్తనాలు పంపిణీ జరిగేలా చూడాలని,రైతులందరికీ సబ్సిడీ ద్వారా పవర్ టెల్లర్స్,పవర్ రీడర్స్ వంటి వ్యవసాయ పరికరాలు కల్పించాలని సిపిఐ గూడెం కొత్త వీధి మండల,జిల్లా సమితి సభ్యుడు కంకిపాటి సత్తిబాబు కోరారు.

## ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు



సూర్యాపేట్ ఆగస్టు 16 నిజం చెపుతా%శీ% న్యూస్

శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇ రువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సంతోషిమాత ఉద్యాపన వ్రతం నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. శ్రావణ మాసం రెండవ శుక్రవారం కావడంతో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని చీరలు రవికలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారినీ ప్రత్యేక ఊయలలో పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం వేళ వైభవలక్ష్మి వ్రత నిర్వహించారు. రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సతీమణి పటేల్ లావణ్య దేవాలయంలో జరిగిన వరలక్ష్మీ వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉప్పల లలిత అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్ బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య సోమ శ్రీశైలం యామా వెంకటేశ్వర్లు బేలిదే అశోక్ ,పబ్బాప్రకాశరావు బ్రాహ్మణపల్లి శివప్రసాద్, గోపారపు రాజు,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

## పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ పై అవగాహన కల్పించిన వ్యవసాయ కళాశాల బృందం



పెన్ పహాడ్ ఆగస్టు 16 ప్రతినిధి నిజం చెప్తా0

పత్తిలో రసం పీల్చే పురుగులు నివారణకు సస్యరక్షణ చర్యలో భాగంగా జిగురు అట్టలు వినియోగంపై జగన్నాథ్ వ్యవసాయ విశ్వ విద్యాలయ విద్యార్థుల బృందం శుక్రవారం మండల కేంద్రంలోని పత్తి సాగు చేస్తున్న రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సస్యరక్షణ చర్యల గురించి, రసం పీల్చే పురుగులు పసుపు రంగు జిగురు అట్టలు, తెల్ల దోమలు తెలుపు రంగు జిగురు అట్టలు, నీలిరంగు జిగురు అట్టలు తామర పురుగుల ఉనికిని గుర్తించడానికి ఉపయోగించవచ్చు అని సూచించారు. అదేవిధంగా పంట విత్తిన 20 రోజులకు ఒకసారి మూడుసార్లు మోనోక్రోటో పాన్ 1:4 నిష్పత్తిలో లేదా ఇమోడో క్లోప్రీడ్ 1:20 నిష్పత్తులో మందులు బొట్టు పెట్టే పద్ధతిలో పూత పూయాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో రైతులు బంటు సాగర్ వెంకటేష్ జి వెంకట్రావు నీలకంఠం శ్రీనివాసులు బంటు నాగయ్య బంటు శ్రీనివాసులు మున్నా సైదులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం

**ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



రూ. 285 లక్షల అంచనాతో నిర్మించబోయే బీటీ రోడ్డుకు శంకుస్థాపన లి

పార్వతీపురం ఆగష్టు 16, (నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం నియోజకవర్గం లోని మూడు మండలాలకు చెందిన అన్ని గ్రామాలకు రహదారులు మరమ్మతులతో పాటు పక్క రోడ్ల నిర్మాణాలు జరుపుతామని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని వెలగవలస రోడ్డు నుండి డోకిశిల వయ ఎన్ ములగ మీదుగా రూ.285 లక్షల అంచనాతో నిర్మించబోయే బీటీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారుల మరమ్మత్తులు నిర్వహణ ను గాలికి వదిలివేయడం తో రోడ్లన్నీ గుంతలుగా మారిపోయాయని, దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. పనులు మంజూరు చేసినప్పటికీ గత ప్రభుత్వ నిర్వాకం వలన కాంట్రాక్టర్లు కూడా ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితులన్నిటిని చక్కదిద్ది రాబోయే ఐదు సంవత్సరాలలో మండలంలోని అన్ని గ్రామాలకు పక్కా రహదారుల నిర్మాణాన్ని చేపడుతామని అన్నారు. ఉపాధి హామీ ద్వారా గ్రామాలలో నిర్మించబోయే సిమెంట్ రోడ్లకు గాను ప్రతిపాదనలు పంపించే కార్యక్రమం జరుగుతుందని త్వరలోనే గ్రామాలలో అన్ని వీధులకు సిమెంటు రోడ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డి చిన్నమనాయుడు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గౌరజాన చంద్రమౌళి, బోను చంద్రమౌళి అధికారులు , టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మూడు రాష్ట్రాల పోలీసులకు ముప్పు తిప్పలు పెట్టిన గజదొంగ

**- మాదాపూర్ డిసిపి వినీత్ మీడియా సమావేశం**

శేరిలింగంపల్లి, ఆగష్టు 16, నిజాం చెపుతాం : మూడు రాష్ట్రాల పోలీసుల కు ముప్పు తిప్పలు పెట్టిన గజదొంగ 27 ఏళ్లకే గజదొంగ గా మారాడు. 53 దొంగతనం కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. పక్కా స్కెచ్ తో దొంగతనం చేసి ఎలాంటి ఆధారాలు జరగకుండా తప్పించుకోవడంలో దిట్ట. మూడు రాష్ట్రాల పోలీసులను దొరక్కుండా తప్పించుకొని తిరుగుతున్న నెహెమియా అలియాస్ బ్రూస్ లీని ఎట్టకేలకు చందనగర్ పోలీస్ లు అరెస్ట్ చేశారు. మాదాపూర్ డిసిపి వినీత్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.చందనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 10వ తేదీన చోరీ జరిగినట్టు పిర్యాదు అందడంతో పోలిసులు అప్రమత్తం అయ్యారు.నెహెమియా అలియాస్ బ్రూస్లీ అనే నిందితుడిని అరెస్ట్ చేసారు. ఆతనిపై 53 కేసులు ఉన్నాయి.. పది సార్లు జైలుకు వెళ్లాడు. అయినా తీరు మార్చుకోకుండా దొంగతనాలు చేస్తున్నాడు.ఒకేసారి రెండు మూడు ఇళ్లలో చోరీ చూసి వెళ్ళిపోతాడు. రాడ్లను ఉపయోగించి ఇంటి తాళం తీయడంలో నిందితుడు దిట్ట. సిసి టీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. ఇతను పై సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ




కమిషనరేట్ల, కర్ణాటక పరిధిలో కేసులు నమోదయ్యాయి.13 కేసుల్లో నిందితుడికి శిక్ష పడ్డా పరివర్తన రాకపోవడంతో ఫీడీ యాక్ట్ నమోదు చేశారు. నిందితుడి వద్ద నుండి 25 తులాల బంగారం 300 గ్రాములు సిల్వర్ రెండు బైకులను స్వాధీనం చేసుకున్నామని.. మొత్తం 25 లక్షల విలువచేసి సొత్తు రికవరీ చేసినట్లు వివరించారు. చోరీ చేసిన సొత్తు ఎవరికి విక్రయించాడనే విషయాలపై దర్యాప్తు చేసి కొనుగోలు చేసిన



వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. నిందితుడిపై కర్ణాటకలో ఏపీలో 9 కేసులతోపాటు సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ రెండు కేసులు ఉన్నాయి. మూడు రాష్ట్రాలకు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ నెహెమియా తో పాటు కురువ నాగేష్, అరెస్ట్ చేయగా మరొక నిందితుడు పరారీలో ఉన్నాడు. నేహెమియా పై సైబరాబాద్ లో 17 కేసులు హైదరాబాదులో 12 కేసులు రాచకొండలో 6 కర్ణాటకలో ఏడు ఆంధ్రప్రదేశ్లో 9 సికింద్రాబాద్ జిఆర్పి లో రెండు కేసులు ఉన్నాయన్నారు.

## భారతరత్న మాజీ పీఎం అటల్ బిహారీ వాజపేయి కి ఘనంగా నివాళులు...



గండిపేట్, ఆగస్టు 16 (నిజం చెపుతాం): భారతరత్న, దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి పురస్కరించుకొని బిజెపి నాయకులు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఘనంగా అర్పించారు. ఈ సందర్భంగా లంగర్ హౌస్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు గోపిరెడ్డి నాగేందర్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 50 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ని కేవలం దేశ ప్రధానమంత్రిగా అటల్ బిహారీ వాజపేయి ఐదు సంవత్సరాలలో భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిని చేసి చూపెట్టారని తెలిపారు. అంతేకాకుండా టెలికాం రంగంలో విప్లవాత్మకమైన మార్పులను చేపట్టిన ఘనత వాజపేయి దేనని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అర్పణ కుమార్ తో పాటు భాజపా నాయకులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**- కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్.**



మహేశ్వరం, ఆగష్టు 16 నిజం, న్యూస్ ప్రతినిధి:వార్డ్ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్ అన్నారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని పదో వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. రూపాయలు ఏడు లక్షలతో స్థానిక బస్తి వాసులతో కలిసి ప్రారంభించడం జరిగింది. కౌన్సిలర్ రవి నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బస్తిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తెస్తే అన్ని విధాలుగా పరిష్కరించడానికి ముందు ఉంటానని ఆయన తెలియజేశారు. వార్డు అభివృద్ధికి ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.

## పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థులకు ప్రోత్సహకంగా నగదు బహుమతి



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 16(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామంలో నివిద్యార్తుల్లో పోటీతత్వం పెంచెందుకు తాను గెలిచిన ఆనాటి కాలం నుంచే అంటే 2007 నుంచి 2024 ఇప్పటి వరకు 16 సంవత్సరాలు నిరంతరాయంగా విద్యార్థులకు ప్రోత్సహకంగా నగదు బహుమతి అందిస్తున్నారు.గురువారంలిస్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బాగంగా 2023-2024 పదవ తరగతి పరిక్షలల్లో ఉత్తమ ఫలితాలు సాదించినందుకు గాను ప్రోత్సహకంగా నగదు బహుమతిగాలి అందచేసిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,తాజా మాజీ సర్పంచ్ పరమేష్ మొదటి బహుమతి - దిడ్డి నిఖిత తండ్రీ సంగమెష్ -11,000 రూపాయలురెండవ బహుమతి - ఉప్పరి నందిని తండ్రి నర్సింలు - 5,000 రూపాయలుమూడవ బహుమతి - దిడ్డి నందిని తండ్రి పుంద్లిక్ - 2500 రూపాయలు విద్యార్థులకు కుమ్మరి పరమేష్ నగదు బహుమతులు అందజేశారు పరామేష్ తో పాటు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ,శ్రీనివాస్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు హన్మగౌడ్, నీరుడి ప్రకాశ్, చాకలి జ్ఞానేశ్వర్, బాకం వీరా రెడ్డి, మంగలి సంతోష్, ఊరటి పండరి, చింతల పల్లి ఎల్లగౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు భూమయ్య,యూత్ అధ్యక్షులు గోవింద్ తుకారాం, విద్యా కమిటీ ఛైర్మెన్ విఠల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ అమ్మవారి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16,( నిజం న్యూస్ )శుక్రవారం పద్మావతి కాలనీలో నల్ల పోచమ్మ అమ్మవారి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు గోరిగే కృష్ణ మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ రావుల బాలకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

## ఉప్పల్ నల్లచెరువు ను పర్యవేక్షించిన జోనల్ అడిషనల్ కమిషనర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16,( నిజం న్యూస్) ఉప్పల్ టు వరంగల్ ప్రధాన రహదారుల నల్లచెరువును పర్యవేక్షించిన ఎల్బీనగర్ జోనల్ నేషనల్ కమిషనర్, ఉప్పల్ జిహెచ్ఎంసి సూపరిడెంట్ ఇంజనీర్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్

## కోల్‌కత్తా ఘటనపై మహేందర్ రెడ్డి ఆసుపత్రి డాక్టర్ల నిరసన

చేవెళ్ల, ఆగస్టు 16 (నిజం న్యూస్) : కోల్?కత్తాలో ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం, హత్య జరిగిన ఘటనను నిరసిస్తూ శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి డాక్టర్లు, వైద్య విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూ ఆసుపత్రి నుండి బయలుదేరి బస్టాండ్ వరకు శాంతియుతంగా ర్యాలీ చేపట్టి, మృతి చెందిన ట్రైనీ డాక్టర్ కు సంఘీభావం తెలుపుతూ నిరసన వ్యక్తం చేశారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. లేని పక్షంలో దేశంలోని వైద్యులమంతా కలిసి ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ఘటనపై ఫాస్ట్ ట్రాక్ కోర్టుతో విచారణ జరిపించాలన్నారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆ మెడికల్ కాలేజ్ డీన్ డాక్టర్ పీవీ సత్యనారాయణ, ఆసుపత్రి సూపరిడెంట్ రామకృష్ణారెడ్డి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్




రాణి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు, కాలేజ్ ఏవో వినోద్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, తదితర వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## నిన్న జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలుకు హాజరైన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్

**- కొమ్ము చెన్నకేశవులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 16పలు డిమాండ్ల పరిష్కారానికై విజ్ఞప్తి చేసిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్పెండింగ్ లో ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయడం, గతంలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఫైల్స్ క్లియర్ చేసి సబ్సిడీ డబ్బులు విడుదల చేయడం ,జనాభా ప్రాతిపదికన మాదిగలకు 75% నిధులు కేటాయించడం,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి మాదిగ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడం, నూతన రుణాల మంజూరు కోసం తక్షణమే నోటిఫికేషన్ ఇవ్వడం,గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల కాకపోవడం వల్ల లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కనుక తక్షణమే నిధులు విడుదల చేసి లబ్ధిదారులకు అందేలా చూడాలని కోరుతున్నాం. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన 75% నిధులను మాదిగలకు కేటాయించేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. గతంలో జనాభాకు తగిన స్థాయిలో రుణాలు అందకపోవడం వల్ల మాదిగలకు తీవ్ర న్యాయం జరిగింది. తమరి హయాంలో మాదిగలకు న్యాయం చేయాలని కోరుతున్నాం.



ఇకపోతే మాదిగ వాడలు అనేక సమస్యలకు నిలయాలుగా ఉన్నాయి. వాటి పరిష్కారం కోసం మౌలిక సదుపాయాలను కల్పించడానికై ఎస్సీ సబ్ ప్లాన్ బడ్జెట్ ను విడుదల చేయాలని కోరుతున్నాం. తద్వారా రోడ్లు, డ్రైనేజీ, వాటర్ ట్యాంకు నిర్మాణాలతో పాటుగా ప్రతి మాదిగ వాడలో కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాం.అలాగే నూతన రుణాలను మంజూరు చేయడం కోసం కూడా తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు త్వరలోనే పరిష్కారం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16,( నిజం న్యూస్)ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డితో కలిసి ఉప్పల్, రామంతాపూర్ ప్రాంతాలలో పర్యటించిన ఎండీ, రామంతాపూర్ లోని రామిరెడ్డి నగర్ నుంచి ఉప్పల్ నల్లచెరువు వరకు వచ్చే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ట్రంక్ లైన్ సమస్యను త్వరలోనే పరిష్కరించనున్నట్టుగా వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి శుక్రవారం ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వరెడ్డి , నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుములం పరమేశ్వర్ రెడ్డితో కలిసి ఉప్పల్ , రామంతాపూర్ ప్రాంతాలలో పర్యటించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. ఇటీవల ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని కలిసి భూగర్భ డ్రైనేజీ ట్రంకులైన్ సమస్య గురించి వివరించిన విషయం తెలిసిందే. దీంతోనే అశోక్ రెడ్డి ఉప్పల్ రామంతపూర్ ప్రాంతాలలో ప్రత్యక్షంగా పర్యటించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిశీలించారు.చాలా ఏళ్ళుగా ఉన్న డ్రైనేజీ ట్రంక్ లైన్ సమస్యను ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి ఎండీ అశోక్ రెడ్డికి వివరించారు. రాంరెడ్డి నగర్- ఉప్పల్ మార్గంలో ఉన్న కాలనీలు లక్ష్మీనారాయణ కాలనీ, చర్చి కాలనీ, ఉప్పల్లోని రాజు నగర్ కాలనీ, సరస్వతి కాలనీలలో ఉన్న డ్రైనేజీ సమస్యను ప్రత్యక్షంగా అశోక్ రెడ్డికి చూపించారు. ఈ సమస్య పరిష్కారం కోసం త్వరలోనే సూపర్ సక్కర్ అనే యంత్రంతో ట్రంక్ లైన్ ను శుభ్రం చేయించనున్నట్టుగా ఎండి అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సిజిఎం ఎస్ టీ పి సుజాత,డైరెక్టర్ స్వామి,జిఎం అంబర్పేట్ ఎస్ టీ పి సుబ్రహ్మణ్యం,




నల్లచెరువు ఎస్ టీ పి వసంత కుమారీ, ఉప్పల్ జిఎం సంతోష్ కుమార్ ,ఈఈ నాగేందర్ , రజనీకాంత్ ,మేనేజర్ రవీందర్ రెడ్డి సత్యనారాయణ లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లూకాస్ , అలీం , రఘుపతి రెడ్డి,బజార్ జగన్నాథ్ గౌడ్ తెల్కల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, నాగి రెడ్డి అలుగుల అనీల్ కుమార్ పాపయ్య,జనగాం రామకృష్ణ,నర్సింహా,వెంకటేష్ సెట్,చందు రెడ్డి,కేమిడి శ్రీనివాస్, అల్వాల భాస్కర్,అయోధ్య, బీరప్ప, వీరేష్,మధు బాబు, బిక్షపతి చారీ, బ్రహ్మ చారీ, నాగేశ్వర్ రావు, వెంకట్ రెడ్డి, అశోక్ గౌడ్, జకీర్, సురేందర్ రెడ్డి, ఇస్తరాకుల శ్రీను, శ్రీహరి చారీ, నర్సింత్ళు చారీ, మీసాల రాములు, విజయ్, ప్రశాంత్ రెడ్డి, ప్రసాద్, చిన్నా, విన్మటైయ్య, శేఖర్ మేస్త్రి, లారీ సత్తయ్య,పాండు రంగా చారి, టైలర్ రము , పెయింటర్ ప్రసాద్,రామారావు, కేశవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సప్లై లో అంతరాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 16,( నిజం న్యూస్) ఉప్పల్ డివిజన్లో సబ్ స్టేషన్ నుంచి సప్లై అయ్యే ఆదర్శనగర్ గాంధీనగర్ శ్రీశ్రీ నగర్ మల్లికార్జున నగర్ నాగదేవత టెంపుల్ భరత్ నగర్ సెవెన్ హిల్స్ కాలనీ పలు ఏరియాలలో మెయింటెనెన్స్ కారణం చేత విద్యుత్ సప్లై లో అంతరాయం కలుగును ఉందని ఉప్పల్ ఏ ఈ ఎం, నిఖిల్ తెలియజేశారు

## హైకోర్టుకాలనీలో 1050 గజాల ప్రభుత్వ స్థలం హాం ఫట్

**- జీఓ నం.59 ముసుగులో రూ.8కోట్ల భూమి క్రమబద్ధీకరణ,**

**- మంత్రి పొంగులేటికి ఫిర్యాదు చేసిన పరమేశ్వర్‌రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16 ( నిజం న్యూస్ )ఉప్పల్ లోని కల్యాణపురి - హైకోర్టుకాలనీ మధ్యలో వాటర్ ట్యాంకుల దగ్గర ప్రభుత్వ భూమిని కొందరు ప్రజాప్రతినిధులు మింగేశారు. గత ప్రభుత్వంలో అధికార పార్టీకి చెందిన ఓ నేతనే రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకొని జీఓ నం.59 ముసుగులో 1050 గజాల ప్రభుత్వ భూమిని క్రమబద్ధీకరించుకున్నాడు. జీఓ నం.59 ముసుగులో సుమారు రూ.8కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని మింగేశారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గారిదృష్టికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి తీసుకెళ్లారు. అక్రమంగా జీఓ ముసుగులో రెవెన్యూ అధికారుల అండదండలతో జరిగిన క్రమబద్ధీకరణపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని మంత్రిని కోరారు. అర్హత లేనప్పటికీ జీఓ 59 కింద 1050 గజాల స్థలాన్ని క్రమబద్ధీకరించిన ఎమ్మార్వోలపై కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డి గారు అక్రమంగా చేసిన క్రమబద్ధీకరణపై సీరియస్‌గా స్పందించారని పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తగు చర్యలు తీసుకోనున్నట్టుగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారన్నారు.

## హబ్సిగూడ డివిజన్లో డ్రైనేజీ సమస్యను పరిశీలించిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16, ( నిజం న్యూస్)హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ సూచన మేరకు జలమండలి ఎండి అశోక్ రెడ్డి , ఎస్ టి పి డి జి ఎం సుజాత, డి ఓ పి స్వామి, జియం సంతోష్ , డీజీమ్ రజనీకాంత్ , రవీందర్ %ద% ఎస్ టి పి డీజీమ్ రామ్ రెడ్డి నగర్ డ్రైనేజీ సమస్య గురించి పరిశీలించడం జరిగింది ట్రంక్ లైన్ ద్వారా రామ్ రెడ్డి నగర్ లో డ్రైనేజీ సమస్య లేకుండా చేయాలని కార్పొరేటర్ చేతన పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అధికారులు శుక్రవారం రామిరెడ్డి నగర్ లో పనుల పరిశీలించి త్వరలోనే డ్రైనేజీ సమస్య పూర్తిగా తీరుతుందని కార్పొరేటర్ తెలిపారు,

## హబ్సిగూడ డివిజన్లో డ్రైనేజీ సమస్యను పరిశీలించిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16, ( నిజం న్యూస్)హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ సూచన మేరకు జలమండలి ఎండి అశోక్ రెడ్డి , ఎస్ టి పి డి జి ఎం సుజాత, డి ఓ పి స్వామి, జియం సంతోష్ , డీజీమ్ రజనీకాంత్ , రవీందర్ %ద% ఎస్ టి పి డీజీమ్ రామ్ రెడ్డి నగర్ డ్రైనేజీ సమస్య గురించి పరిశీలించడం జరిగింది ట్రంక్ లైన్ ద్వారా రామ్ రెడ్డి నగర్ లో డ్రైనేజీ సమస్య లేకుండా చేయాలని కార్పొరేటర్ చేతన పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అధికారులు శుక్రవారం రామిరెడ్డి నగర్ లో పనుల పరిశీలించి త్వరలోనే డ్రైనేజీ సమస్య పూర్తిగా తీరుతుందని కార్పొరేటర్ తెలిపారు,

## భారతీయ జనతా యువ మోర్చ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గ అచ్చ దయాకర్ నియామకం



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 16(నిజం న్యూస్ ) భారతీయ జనతా యువ మోర్చ (బి జే వై ఎం )వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గ అచ్చ దయాకర్ ను ఏక గ్రీవాకంగా ఎన్నుకున్నారు . ఈ ఎన్నికకు సహకరించిన వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవి కుమార్, వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కి , వరంగల్ జిల్లా బి జే వై ఎం అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్ కి మరియు నియోజకవర్గ ముఖ్యులకు, సీనియర్ నాయకులకు , వివిధ మోర్చల నాయకులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు అని వారు తెలిపారు.

## చెన్నరావుపేట మండలనాకి 108 అంబులెన్సు అందని ద్రాక్షేనా



చెన్నరావుపేట రిపోర్టర్ ఆగష్టు 16(నిజం న్యూస్ ) రాష్ట్ర మంతటా మండలానికి ఒక అంబులెన్సు ఏర్పాటు చేసి 19 సంవత్సరాలైన చెన్నరావుపేట మండలానికి 108 అంబులెన్సు లేక పక్క మండలా అంబులెన్సు వచ్చేసరికి అవస్థలుపడుతున్నారు ఇకనైనా 108 యాజమాన్యం చెన్నరావుపేట మండలంనకు అంబులెన్సు ఏర్పాటు చేయవలసినదిగా మండల ప్రజలు కోరుకుంటూన్నారు

## యువత మత్తుకు బానిస కావద్దు

### - కొమరం భీమ్ గుత్తి కోయ గుంపులో పోలీసుల విస్తృత తనిఖీలు.




ఏటూరు నాగారం ఆగస్ట్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గంజాయి మాదకద్రవ్యాల మత్తులో గ్రామీణ ప్రాంత యువత మగ్గుతున్నారని మత్తు పదార్థాలకు బానిస కావద్దని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొమరం భీం గుత్తి కోయ గుంపులో కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం లో భాగంగా మత్తును తరిమికొడదాం యువతను కాపాడుకుందాం. మత్తుతో జీవితం చిత్తు చేసుకోకండి అంటూ నినాదంతో గూడాలలో అవగాహన కల్పించారు. సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ,అనుమానాస్పద వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వకూడదుని. ఎవరైనా కొత్త వ్యక్తులు గూడాలలో సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతం పాండవుల గుట్టను మరింతగా అభివృద్ధి చేస్తాం





### -పాండవుల గుట్టను త్వరలోనే మరింత అభివృద్ధి చేస్తాం - కలెక్టర్ రాహుల్ శర్మ

### -ఏదేమైనా పాండవుల గుట్టను అభివృద్ధి దిశగా ముందుకు సాగుతం - ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి ఆగష్టు 16 (నిజం న్యూస్): భూపాలపల్లి జిల్లా, రేగొండ మండలం, రావులపల్లి గ్రామ సమీపంలోని పాండవుల గుట్టను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో మరియు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణ కలిసి పాండవుల గుట్టలను పరిశీలించారు. పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉన్న ఈ ప్రాంతం పర్యాటకులను ఆకర్షించేలా చూడచక్కగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతు పాండవుల గుట్టను మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పాండవుల గుట్టను చూడటం మొదటి సారి అని, అద్భుతమైన కళా నైపుణ్యం ఉందన్నారు. పాండవుల వేసిన చిత్రాలు చూసి ఎంతో గర్వంగా ఉందని అన్నారు. పాండవుల గుట్టను పర్యాటకంగా అభివృద్ధి చేస్తే ఎంతో మేలు జరుగుతుందని గుర్తించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈనెల 20 న రేగొండ మండలంలోని పాండవుల గుట్టలను రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సందర్శిస్తారని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మేడిగడ్డ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి రోడ్డు మార్గంలో వెళున్నప్పుడు పాండవుల గుట్టలను చూశారని, పాండవుల గుట్ట విశిష్టతను సీఎంకు వివరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ చెప్పారు. ఏది ఏమైనా పాండవుల గుట్టను అభివృద్ధి చేసేవిధంగా ముందుకు సాగుతామన్నారు.

## పల్లికొండ రాజేష్ అధ్వర్యంలో.. ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



రామగుండం ఆగస్టు 16, నిజం న్యూస్. తేదీ–16/8/2024 శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రత పండగ సందర్భంగా రామగుండం లోని హనుమాన్ టెంపుల్ లో హౌసింగ్ బోర్డు రామగుండం పట్టణానికి చెందిన చిన్నపిల్లలకు ఫిషరీష్ చైర్మన్ పల్లికొండ రాజేష్ అధ్వర్యంలో.. భరోసా ఫౌండేషన్ ఆర్గనైజర్ నసీమా సహకారాలతో ఈదునూరి హరిప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి సామూహిక అక్షరాభ్యాసం పురోహితులు మారుపాక చందు సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ మాట్లాడుతూ.. ఫిషరీష్ చైర్మన్ పల్లికొండ రాజేష్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమ నిర్వహణ భరోసా నసీమ సహకారాలతో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం చాలా అభినందనీయమని ఏ పాఠశాలకు వెళ్లిన భరోసా నసీమా సేవా కార్యక్రమాలు వినబడుతున్నాయని వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన పల్లికొండ రాజేష్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని కన్నుల పండుగగా పూజ కార్యక్రమాలు నిర్వహించిన పురోహితులు మారుపాక చందు పూజారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు భరోసా ఫౌండేషన్ వారు నిర్వహించాలని మాట్లాడడం జరిగినది. ఫిషరీష్ చైర్మన్ పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ... చదువుకునే విద్యార్థులకు భరోసా నసీమ కనీస సౌకర్యాలు సమకూరుస్తున్నారన్న విషయం తెలుసుకొని మా ఏరియాలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నాం అందుకు సహకరించండి అని చెప్పిన వెంటనే స్పందించి ఇట్టి కార్యక్రమానికి రూపకల్పన చేపట్టిన భరోసా నసీమకి ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని ఇట్టి కార్యక్రమానికి ఆహ్వానించిన వెంటనే స్పందించి సకాలంలో విచ్చేసి సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ కి ,హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని,రాబోయే రోజుల్లో భరోసా నసీమ విద్యార్థులకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు చేస్తున్న సేవలను కొనియాడుతు ..ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన చిన్నపిల్లల కుటుంబ సభ్యులకు అలాగే ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమంలో కునారపు ప్రేమ్,రబ్బానీ,బీసీ సెల్ అధ్యక్షులు సాదు డిష్ రమేష్, ధర్మాజీ సంపత్, బింగి రవి,సుజాత,గోడ మీది లచ్చయ్య,గున్నాల శ్రీనివాస్ బింగి సాయి వంశీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామగుండం పారిశ్రామిక కేంద్రంలో.. ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని వినతి



రామగుండం ఆగస్టు 16, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని,వివిధ సెంటర్లలో.. ట్రాఫిక్ సిగ్నల్ లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రాష్ట్ర మానవ హక్కుల కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి శంకర్, కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్ కు వినతి పత్రం సమర్పించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ చాలా కాలం నుండి పని చేయకపోవడం వలన, పాదాచారులకు, వాహనదారులకు,మూల మలుపుల మీద చాలా ఇబ్బందులు పడుతున్నారు.కనుక ట్రాఫిక్ సిగ్నల్స్ ని వెంటనే, మరమ్మతులు చేయడంతో పాటు,కొత్తవి ఏర్పాటు చేయాలని కోరారు.ఈ విషయంలో కమిషనర్ వెంటనే చొరవ తీసుకోవాలని ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని వారు కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చారు.

## మహిళలకు కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### - టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ కే.గాంధీ నాయక్ డిమాండ్.



స్టేట్ బ్యూరో ఆగస్టు 08 (నిజం న్యూస్) మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెంటనే క్షమాపణవ చెప్పాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ గాంధీ నాయక్ డిమాండ్ చేశారు.ఉచిత బస్సు ప్రయాణం పై మహిళలను అవహేళన చేస్తూ కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని రాష్ట్రవ్యాప్తంగా ఎస్ టి సెల్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు మహిళలకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు కల్వకుంట్ల తారకరామారావు వ్యాఖ్యలను సుమోటగా తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ కు అధికారం పోయిన తన అహంకారం తగ్గలేదు. 8 నెలలుగా పేద ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసము పని చేస్తుంది అని ఇచ్చిన మాట ప్రకారం రైతులకుమూడు దఫాలుగా 2 లక్షల రుణమాఫీ చేశాం. మహిళకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 కే గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి 200 యూనిట్లు కరెంట్ ఫ్రీ ఇస్తున్నాం, మహిళా సాధికారితేలక్ష్యంగా మా ప్రభుత్వము పనిచేస్తుందని గాంధీ నాయక్ అన్నారు.కేటీఆర్ వ్యాఖ్యలు మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేతున్నాము. కల్వకుంట్ల తారక రామారావు మీరు కనుక మహిళా లోకానికి క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.టీపీసీసీ రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ గాంధీ నాయక్ ఈ విషయం పై తీవ్రంగా స్పందించారు.ఈ కార్యక్రమంలోఎస్ టి సెల్ నాయకులు చందు నాయక్ రాష్ట్ర సెక్రటరీ ఎం. శ్రీనివాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంకర్ నాయక్ భాస్కర్ నాయక్ సురేష్ నాయక్ కుమార్ నాయక్ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## బంగ్లాదేశ్ లో.. హిందువుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా రామగుండం కార్పొరేషన్

### - తేదీ 17.8.2024 శనివారం బంద్ కు పిలుపు



రామగుండం ఆగస్టు 16, నిజం న్యూస్.కుల సంఘాల ప్రతినిధులతో సన్నాహక సమావేశం.బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా రామగుండం కార్పొరేషన్ బంద్ పిలుపుకై అన్ని కుల సంఘాల ప్రతినిధులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక గోదావరిఖని శారదానగర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో కార్పొరేషన్ లోని 24కుల సంఘాలు 6యువజన సంఘాలతో సమావేశం నిర్వహించడం జరిగింది. తేదీ 17.08.24 శనివారం జరగబోయే రామగుండం కార్పొరేషన్ బందు పిలుపుకి సంఘీభావ ర్యాలీకీ కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం చేసిన మహిళలు



నల్లబెల్లి మండల రిపోర్టర్ ఆగష్టు 16(నిజం న్యూస్ ) నల్లబెల్లి మండలం లో శుక్రవారం రోజు వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం.వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య. హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా మంచి భర్త, కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం.

## ఉత్తమ అధికారిగా ఎస్ఐ అభినవ్



జయశంకర్ భూపాలపల్లి ఆగష్టు 16(నిజం న్యూస్): ఉత్తమ అధికారిగా భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మ్యాక అభినవ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య ఎస్ఐ అభినవ్ కు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, కలెక్టర్ రాహుల్ శర్మ మరియు ఎస్పీ కిరణ్ పాల్గొన్నారు.

## నర్సంపేట లో ఘనంగా వరలక్ష్మి వ్రత కల్పన



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 16(నిజం న్యూస్ ) నర్సంపేట పట్టణం లో శుక్రవారం రోజు వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు.శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం.వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య. హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా మంచి భర్త, కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం.

## సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి ఉత్సవ సభలో డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు సన్మానం



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 16(నిజం న్యూస్ ) హైదరాబాద్ లోని చిక్కడపల్లి కల్లు కాంపౌండ్ ఎదురుగా బాలగోని బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన దళిత బహుజన విప్లవ వీరుడు స్వయం పరిపాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి ఉత్సవ సభన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బాలగోని బాలరాజు గౌడ్, అయిలి వెంకన్న గౌడ్ మరియు ఎలికట్టి విజయ్ కుమార్ లు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను శాలువా కప్పి సన్మానించారు. ఈ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి ఉత్సవ సభ కార్యక్రమంలో బీసీ సంఘం గౌడ కుల సంఘ నాయకులతో పాటు బీసీ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ అధికారి కి సన్మానం



### బిజిల్లా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్న బీసీ డెవలప్మెంట్ అధికారి నరసింహ స్వామి.

### - స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ జిల్లా కలెక్టర్ అజయ్ కుమార్ సింగ్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ చేతుల మీదుగా శాలువతో సత్కారం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16, నిజం న్యూస్)మహబూబాద్ జిల్లాలో బీసీ డెవలప్మెంట్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీసీ డెవలప్మెంట్ జిల్లా శాఖ అధికారి నరసింహ స్వామి కి గురువారం ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ డాక్టర్ రామ్ చంద్ర నాయక్ జిల్లా కలెక్టర్ అద్వేత్ కుమార్ సింగ్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ చేతులమీదుగా జిల్లా ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రము అందుకున్నారు. సందర్భంగా నరసింహ స్వామి ని ఈరోజు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు బోర్రాజు లింగన్న, బహుజన స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్, మంద శశి కుమార్, బీసీ నాయకులు నరేష్ యాదవ్, గిరిజన నాయకులు వినయ్ నాయక్, దళిత నాయకులు పుచ్చకాయల ఉపేందర్, పుచ్చకాయల మనోహర్, బీసీ డెవలప్మెంట్ జిల్లా శాఖ ఆఫీస్ సిబ్బంది సందీప్ శ్రీకర్, యాకూబ్ పాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రహస్యంగా పిడిఎస్ బియ్యాన్ని సేకరించే రైస్ మిల్ పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



రామగుండం ఆగస్టు 16, నిజ న్యూస్.రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని,మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆదిల్ పెట్ గ్రామ శివారులో గల నీలం బ్రదర్స్ రైస్ మిల్ పై అర్ధరాత్రి సమయంలో టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడి, 20 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆదిల్ పెట్ గ్రామ శివారులో గల నీలం బ్రదర్స్ రైస్ మిల్లు వారు చుట్టుపక్కల గ్రామాల నుండి రాత్రిపూట రహస్యంగా ప్రభుత్వ చౌక ధరల బియ్యం కొనుగోలు చేస్తున్నారనే సమాచారం మేరకు అర్ధరాత్రి సమయంలో టాస్కోర్స్ సిబ్బంది మరియు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహించిన సంయుక్త దాడిలో 20 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకోవడం జరిగింది. సంబంధిత రైస్ మిల్లుకు సంబంధించిన యాజమాన్యం,రాత్రి సమయంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొంటున్నారు అనే సమాచారం మేరకు నిన్న రాత్రి సమయంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక రైడ్ చేయడం జరిగింది.ఆ సమయంలో రైస్ మిల్ యాజమాన్యం రైస్ మిల్ కు సంబంధించిన సీసీ కెమెరాలు ఆఫ్ చేసి సంచులలో నుండి బియ్యం కుప్పగా పోస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. పిడిఎస్ రైస్ రామకృష్ణాపూర్ పోలీస్ వారికి అప్పగించగా తదుపరి చర్యల నిమిత్తం సివిల్ సప్లై అధికారులకు అప్పగించడం జరిగింది.

# ప్రాథమిక పోలీసింగ్ కు ప్రాధాన్యతనివ్వండి

**- ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్ కు వెళ్తే ప్రశాంతమైన వాతావరణం కనిపించాలి.**

**- ప్రజల భద్రత తో పాటు మన భద్రత కూడా చాలా ముఖ్యంలి**

**- జిల్లా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మల్టిజోన్-1 ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్.**






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16,( నిజం న్యూస్) మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ శుక్రవారం సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ముందుగా సమావేశానికి విచ్చేసిన ఐజీపీ కి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్. స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్ లొ సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లొ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుల పనితీరును నిషేధిత మావోయిస్టుల కదలికల పట్ల ప్రస్తుత స్థితిగతులను జిల్లా శాంతిభద్రతల యొక్క స్థితిగతులను ఎస్పీ ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ, జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ,వారి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మావోయిస్టు సరిహద్దు ప్రాంతాల్లో వారు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలనితెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతన చట్టలపై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.పెండింగ్ కేసులను త్వరతగతిలొ పూర్తి చేయాలి, కన్విక్షన్ రేట్ ను పెంచాలని అన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసులు పనిచేయాలని అన్నారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశు భ్రంగాఉంచుకోవాలని,5 ఎస్, అమల్లో భాగంగా పోలీస్ స్టేషన్లోని రికార్డులను,ఫైళ్లను ఒక క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పరిధిలోని ప్రతీ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని తెలియజేసారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్,సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని డివైడర్లలో నూతన మొక్కలు నాటడం పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

**- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 16,( నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణ పరిధిలోని మెయిన్ రోడ్డు డివైడర్లలో ఇటీవల తొలగించిన కోనోకార్పస్ మొక్కల స్థానంలో నూతన మొక్కలు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ఈరోజు స్థానిక 23, 24 వార్డులలో డివైడర్లలో మొక్కలు నాటిన.మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్ ,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న , డి ఈ ఉపేందర్, 23వ వార్డు కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి రఘు , షేక్ ఖలీల్, మార్నేని కిరణ్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# కొరివి ఎస్సై గుండ్రాతి సతీష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నిజం స్టేట్ బ్యూరో, శ్రీనివాస్ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16,( నిజ%శీ% న్యూస్) నరసింహుల పేట మండలం నుండి బదిలీపై వచ్చిన కురవి ఎస్సై గుండ్రాతి సతీష్ ని మర్యాద పూర్వకంగా కలిసిన నిజం న్యూస్ స్టేట్ బ్యూరో గుగులోత్ శ్రీనివాస్ నాయక్ , ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్. ఎస్సై సతీష్ నరసింహులపేటలో బీద ప్రజల పక్షాన నిలబడి ఎన్నో సహాయ కార్యక్రమాలు చేపట్టి శభాష్ అనిపించుకున్న ఎస్సై సతీష్ బీదల పక్షాన ఉండి ఆపదలో తన వద్దకు వచ్చిన ప్రజలకు న్యాయం చేస్తూ ప్రజా మన్ననలను పొందాలని నిజం స్టేట్ బ్యూరో, శ్రీనివాస్ నాయక్ అన్నారు. నరసింహుల పేటలో వర్షాకాలంలో రోడ్డు కొట్టుకుపోయి వాహనదారులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతుండగా గమనించి తన సొంత ఖర్చుతో తన సిబ్బందితో రోడ్డును బాగు చేయించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడటం జరిగిందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఎస్సై సతీష్ జిల్లాలోని వీరభద్ర స్వామి పుణ్యక్షేత్రంగా గుర్తింపు పొందిన కొరివి మండలం లో కూడా ప్రజలకు తమ అండదండలు అందించి మంచి అధికారిగా గుర్తింపు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

# చిరంజీవి బ్లడ్ బ్యాంకులో 50 వసారి రక్త దానం చేసిన గాలిపెల్లి కుమార్



కరీంనగర్ ఆగస్టు 16(నిజం చెపుతాం) ఈ ప్రపంచంలో మనిషి ప్రాణం కంటే విలువైనది ఏది లేదు, ఈ లోకాన సాటి మనిషిని ఆదుకునే మనస్సును మించిన గొప్పది ఏదిలేదు, అటు వంటి గొప్ప మనస్సు వున్న మానవతా వాది గాలిపెల్లి కుమార్, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో 50వ సారి రక్త దానం చేయడం ఎంతైనా ఆదర్శనీయం, భౌతిక సంపదలు నిజమైన వ్యక్తిత్వానికి కొలమానాలు కావు, ధనం ఎంత పోసినా ఆత్మానందాన్ని కొనలేము, అలాగే ఎల్లప్పుడూ తన సంపాదనలు కాపాడుకోవ డానికి ఆలోచిస్తుండేవాడు, తన గురించి తాను, ఈ ప్రపంచం గురించి గాని ఆలోచించ డానికి సమయం ఉండదు, ఈ ప్రపంచం దాటితే ఆ సంపదలకు విలువ ఉండదు, అలా ఆలోచిస్తున్న వ్యక్తి అతను. ఇప్పటికీ ఒక్క సారి కాదు రెండు సార్లు కాదు, ఏకంగా 50 సార్లు రక్త దానం చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడి యువతకి ఆదర్శంగా నిలుస్తున్నాడు. అర్ధ రాత్రి అయినా, అపరాత్రి అయిన ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు రక్త దానం చేస్తున్నారు రక్త%శీ% అందిస్తున్నాడు కరీంనగర్ జిల్లా వాసి గాలిపెల్లి కుమార్ తన అభిమాన హీరో చిరంజీవి జన్మదినోత్సవం పురస్కరించుకుని హైదరాబాదు చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో 50 వ రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ నా అభిమాన హీరో చిరంజీవి జన్మదినోత్సవ సందర్భంగా ముందస్తుగా రక్త దాన%శీ% చేసి అభిమాన%శీ% చాటుకున్నాను నేను చేస్తున్న ఈ రక్తదాన చైతన్య యుద్ధ కార్యక్రమంలో భాగంగా మీ అందరి సహాయ సహకారాలతో గత12 సంవత్సరాలు నుండి నేను స్వయంగా 50 సార్లు రక్త దానం చేయడం జరిగిందని తేలిపారు. రక్త దానం చేసిన కుమార్ ను గురు వర్యులు బస్వరాజు శ్రీనివాస్, స్వామి నాయుడు చింత మనేని మహేష్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వెంకటేష్, కరాటే ప్రభాకర్, నరేష్ లు అభినందించారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం



చందుర్తి ఆగస్టు 16(నిజం న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం శ్రావణమాస రెండవ శు క్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయంలో వరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజ ఆలయ అర్చకులు కందాలై వెంకటరమణ చారి ఆధ్వర్యంలో మహా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా శ్రావణమాస 2వ వారంలో వరలక్ష్మి వ్రతం, కుంకుమ పూజ కార్యక్రమం అనంతరం లక్ష్మీదేవి అమ్మవారికి మహిళలు భక్తులు బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమానికి చందుర్తి మండల చుట్టుపక్కల గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో టెక్స్టైల్ పార్క్ బంధు విజయ వంతం




తంగళ్లపల్లి, ఆగస్టు16, (నిజం చెపుతాం) ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలంటూ సిరిసిల్ల టెక్స్టైల్ పార్క్ మరమగ్గాల కార్మికులు ఒక్కరోజు టెక్స్టైల్ పార్క్ బంద్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం తంగళ్లపల్లి మండలం టెక్స్టైల్ పార్క్ గేటు ముందు సిఐటియు ఆధ్వర్యంలో పరిశ్రమలు మూసి కార్మికులు నిరసన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధులుగా సిఐటియు తెలంగాణ పావర్లూమ్ వర్కర్స్ యునియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, సిటిఐటియు నాయకుడు అన్నల్ దాస్ గణేష్ లు పల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం టెక్స్టైల్ పార్కులో మూతపడ్డ పరిశ్రమలను వెంటనే తెరవాలని, పూర్తి స్థాయిలో పరిశ్రమలు ప్రారంభించి కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ఆర్డర్లపైనే టెక్స్టైల్ పార్క్ కార్మికులు ఆధార పడి ఉన్నారని, ప్రభుత్వ శాఖలతో పాటు మిగతా శాఖల ఆర్డర్లు ఇచ్చి కార్మికులకు నిరంతరం ఉపాధి కల్పించాలని కోరారు. 2022, 23 సంవత్సరాలకు సంబంధించిన10 శాతం యారన్ సబ్సిడీని కార్మికులకు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. టెక్స్టైల్ పార్కు యజమానులు, ఆ సాములు కార్మికులకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే యారన్ సబ్సిడీ డబ్బులను కార్మికుల ఖాతాల్లో జమ చేసి, సంవత్సరం పొడుగునా ఉపాధి కల్పించాలని, లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యునియన్ నాయకులు కొండ కనకయ్య,ఆడెపు సంపత్, గోరిట్యాల బాలరాజు, బూర శ్రీనివాస్, జెల్ల సధానందం, గోరిట్యాల నాగయ్య, వేముల వెంకటేశం, పులి రమేష్, బొల్లి శంకర్, కొండా దత్తాద్రి, సిఐటియు నాయకులు, మరమగ్గాల కార్మికులు పాల్గొన్నారు.

# అభాగ్యునికి 'ఆధార్'తో బాసటయూడాయ్ ఉన్నతాధికారలచొరవ



**- చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపిన వృద్ధుడు**

భద్రాచలం ఆగస్టు 16 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాలు విరిగి చికిత్స చేయించుకోవటానికి ఆధార్ కార్డు లేక అవస్థలు పడుతున్న ఓ అభాగ్యునికి యూడాయ్ ఉన్నతాధికారులు బాసటగా నిలిచిన సంఘటన శుక్రవారం భద్రాచలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాచలంలో శిల్పినగర్ ప్రాంతంలో చెల్లూరి మల్లయ్య అనే వృద్ధుడు బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తుండు. గత ఆరు నెలల క్రితం చిన్నజీయర్స్వామి మఠం వద్ద డ్రైనేజీలో పడి కాలు విరిగింది. చికిత్స చేయించుకోవటానికి ఆర్థిక స్థోమత సరిపోలేదు. ప్రభుత్వాసుపత్రికి వెళ్తే ఆరోగ్యశ్రీలో సర్జరీ చేయటానికి ఆరోగ్య శ్రీ అడిగారు. దీంతో విరిగిన కాలుతో ఆరు నెలలుగా అష్టకష్టాలు పడుతున్నాడు. ఈ క్రమంలో బిక్షాటన చేసుకుంటూ శు క్రవారం అంబేద్కర్ సెంటర్లోని చేతనా మీ సేవా వద్దకు వచ్చి తన గోడును నిర్వహకులు భూక్యా రంజిత్ నాయక్కు వెల్లడించారు. దీంతో స్పందించిన రంజిత్ యుడాయ్ ఉన్నతాధికారి చైతన్య రెడ్డిను సంప్రదించి వివరాలు పంపాడు. సత్వరమే స్పందించిన చైతన్య రెడ్డి ఆయన పేరు, ఇతర వివరాలతో ఆధార్ నెంబర్ను తెలపటంతో రంజిత్ ఉచితంగా ఆధార్ కార్డును ప్రింట్ చేసి పట్టణ ప్రముఖులు వాసిరెడ్డి రమేష్బాబు చేతుల మీదుగా అందచేశారు. ఆరు నెలలుగా పడుతున్న కష్టానికి మీ సేవ నిర్వహకులు స్పందనతో వెంటనే లభించటంతో కన్నీళ్లతో మల్లయ్య చైతన్య రెడ్డి, రంజిత్నాయక్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీ సేవా సిబ్బంది ఈశ్వర్, విజయ్, ఉపాధ్యాయులు ధారావత్ భాస్కర్, బాసు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామివారినిదర్శించుకున్న ఎంపీ బలరాం నాయక్





భద్రాచలం ఆగస్టు 16 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీపోరిక బలరాం నాయక్ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, స్వామివారి పూజా కార్యక్రమాల్లో ఎంపీ బలరాం నాయక్ పాటుగా భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుకూడా పాల్గొనడం జరిగింది.భద్రాచల సీతారామచంద్ర స్వామిదర్శించుకున్న వారిలో.మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ నాయకులు తాండ్ర నరసింహారావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము,అన్నెం రామిరెడ్డి, భూక్య రంగ,జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దర్శి సాంబశివరావు, ఎన్ ఎస్ యు ఐ.నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చింతరెల సుధీర్, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులుపిలకవెంకటరమణారెడ్డిగబూర్గంపాడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు భజన సతీష్, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ,అబిద్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి,ఒంగోలు దేవకి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల కాంగ్రెస్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామాలయ చరవాణి కౌంటర్ వేలం ఖరారు...

**- నాలుగోసారి నిర్వహించిన వేలం పాటలో 12,75,000 దక్కించుకున్న గుత్తేదారుడు**



భద్రాచలం ఆగస్టు 16 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రామయ్య దర్శనానికి వచ్చే భక్తుల మొబైల్ ఫోన్లను భద్రపరిచే కౌంటర్ నిర్వహణకు జరిగిన వేలం పాట ఇప్పటికే అనువార్య కారణాలతో మూడు సార్లు రద్దుకాగా నాలుగో సారి 12 లక్షల 75 వేలకు గుత్తేదారుడు దక్కించుకున్నారు. ఆలయ లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతి లేని కారణంతో సుదీర్ఘ ప్రాంతాల నుండి రామయ్య దర్శనంకు వచ్చే భక్తులు తమ చరవాణి లను ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కౌంటర్ వద్ద భద్రపరచుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారన్న విషయం తెలిసిందే. పాత కాంట్రాక్టర్ కాల ముగియడంతో మరోసారి చరవాణి భద్రపరిచేందుకు బహిరంగ వేలం ప్రకటించడంతో పట్టణానికి చెందిన ఒక గుత్తేదారుడు 12 లక్షల 35వేలకి దక్కించుకోగా అనివార్య కారణాలతో ఆ గుత్తేదారుడికి ఆలయ అధికారులు సంబంధిత కాంట్రాక్టు ఇవ్వలేదని తెలుస్తుంది. దాన్ని రద్దు చేసి మరోసారి వేలంపాట నిర్వహించగా కేవలం 12 లక్షల 15వేలకే పాట పోగా దానిని కూడా రద్దుచేసి నాలుగో సారి వేలం నిర్వహించగా 12 లక్షల 75 వేల రూపాయలకు ఆలయంలోనే మరో కాంటాక్ట్ నిర్వహించే గుత్తేదారుడే చరవాణి కౌంటర్లు కూడా దక్కించుకున్నారని తెలుస్తుంది. మొదటిసారి నిర్వహించిన బహిరంగ వేలం ప్రకటనకు గుత్తి దారులు ఎవరు ముందుకు రాకపోవడంతో మరల రెండోసారి నిర్వహించగా ఆలయ నిబంధనల ప్రకారం నిర్వహించిన బహిరంగ వేలం ప్రకటనతో వేలం పాటలో పాల్గొని అందరికంటే ఎక్కువగా 12 లక్షల 35 వేల రూపాయలకు పట్టణానికి చెందిన ఒక గుత్తేదారుడు టెండర్ను దక్కించుకొని రెండు లక్షల రూపాయల రుసుమును డిడి రూపంలో చెల్లించి మరో తొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల రూపాయలు నగదు రూపంలో ఆలయ అధికారులకు చెల్లించడానికి ఈవో కార్యాలయానికి వెళ్లిన సందర్భంలో ఆలయ అధికారులు నిబంధన ఉల్లంఘించి అట్టి వేలం ప్రకటనను రద్దు చేశారని ఈ విషయంపై సంబంధిత గుత్తేదారుడు కోర్టును ఆశ్రయించగా కేసు పెండింగ్లో ఉన్న నేపథ్యంలో నాలుగోసారి 12 లక్షల 75 వేల రూపాయలకు ప్రకటించిన వేలం పాటను గోప్యంగా ఆలయ అధికారులు ఉంచారని తెలుస్తుంది. ఇటీవల కాలంలో రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే పలు కాంట్రాక్టులు ఏదో ఒక వివాదంతో కోర్టులోకి వెళుతుండడంతో ఆలయ ప్రతిష్ట అంతకంతకు దిగజారుతుందని రామయ్య భక్తులు ఆవేదనని చెందుతున్నారు.

# లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో సూపర్డెంట్ రామకృష్ణకు ఘన సన్మానం



భద్రాచలం ఆగస్టు 16 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు మెరుగైనవైద్యసేవలుఅందించాలన్నలక్ష్యంతోఇతర ప్రాంతంలో ఉన్నత అవకాశాలు వచ్చినప్పటికీ భద్రాచలం ఏరియా ఆసుపత్రిలోనే విధులు నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణాను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాగంటి సాయి సూర్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఈ ప్రాంతంలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ నీ సన్మానించడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు. విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం జీవించిన కాలంలో కూడా ఈ ప్రాంతంలోని కళాకారులను కవులను ప్రోత్సహిస్తూనే ఈ ప్రాంతంలో పనిచేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందించే వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సి బాబురావు తో పాటు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# జస్టిస్ శరత్ చంద్ర మర్యాదపూర్వకంగా కలిసిన రోటరీ క్లబ్

భద్రాచలం ఆగస్టు 16 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంసీతారామచంద్రస్వామిదర్శనానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి శరత్ చంద్ర ఐటీసీ గెస్ట్ హౌస్ లోభద్రాచలం రోటరీ క్లబ్ అధ్యక్షులు



ధారా బాలాజీ రావు, ఉపాధ్యక్షులు షేక్ అజీమ్,కార్యదర్శి నూకల విద్యాసాగర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంలో భద్రాద్రి రామున్ని దర్శించేందుకు హై కోర్ట్ జడ్జి భద్రాచలం చేరుకోగాఈ సందర్భంగా జడ్జి శరత్ చంద్ర రోటరీ క్లబ్ తరఫున శాలువతో సత్కరించారు.భద్రాచలం ప్రాంతానికి చెందిన.శరత్ చంద్ర హైకోర్టు జడ్జి కావటం, ఈ ప్రాంతానికే వన్నెతెచ్చారాని, భద్రాద్రి రాముని దీవెనలు వారికి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# "వినాయక నిమజ్జనం" నల్లచెరువు పరిశీలించిన అధికారులు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17(నిజం న్యూస్) పట్టణంలోని నల్లచెరువు ప్రాంతంలో వినాయకుల నిమజ్జనం కోసం ఏర్పాటు చేసి పాయింట్లు అధికారులు పరిశీలించారు, నిమజ్జనానికి వచ్చే వినాయకులకు వరుసక్రమం ఏర్పడు చేయడానికి, క్రేన్ల ను ఏర్పాటు చేయడానికి పికెట్ పాయింట్, పుషింగ్ పాయింట్ కంట్రోల్ రూమ్, హోల్డింగ్ పాయింట్, క్యూ ఆర్టి ఏరియా, క్రైమ్ పెట్రోల్ టీం ల కోసం స్థలాన్ని పరిశీలించారు, ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఏసీబీ చక్రపాణి, ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఉప్పల్ సర్కిల్ డి ఈ, అడ్మిన్ ఎస్సై తదితరులు పాల్గొన్నారు,

# మాడ్గుల విజయ పాల డైరీ పరిశీలించిన అధికారులు ఎవరు?




## - సమాచారం ఇవ్వడంలో గోప్యత ఎందుకు?

మాడ్గుల ఆగస్టు 16 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలో ఉన్న విజయ పాల డైరీ(చిల్లింగ్ సెంటర్)ను శుక్రవారం ఎస్ఓటి పోలీసులు తనిఖీ చేశారా?విజిలెన్స్ వారు తనిఖీ చేశారా?,ఎన్ ఫోర్స్ మెంట్ వారు తనిఖీ చేశారా? డైరీ కి సంబంధించిన అధికారులు తనిఖీ చేశారా?ఎవరు తనిఖీ చేశారో సమాచారం వెల్లడించడంలో గోప్యత ఎందుకని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు.ఈ విషయంపై సంబంధిత కడ్తాల విజయ డైరీ మేనేజర్ రాధికను మాడ్గుల విలేకరుల బృందం వివరణ కోరగా నాకు ఎలాంటి సమాచారం అందలేదని సమాచారం దాటవేయడంలో అంతర్యం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ విషయంపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి డైరీని పరిశీలించిన అధికారులు ఎవరో, పరిశీలించిన సమయంలో పట్టుబడిన కల్తీ పదార్థాలు ఏమిటో వాటి వివరాలు వెల్లడించి సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# నిధులు రావాయే... అభివృద్ధి లేకపాయే







## - పంచాయతీల్లో పడకేసిన అభివృద్ధి పనులు
## - మేము చేసేదేమి లేదంటూ చేతులెత్తేస్తున్న పంచాయతీ అధికారులు

చర్లఆగస్టు 16( నిజం న్యూస్ )గ్రామ పంచాయతీల్లో పైసల్లేక అభివృద్ధి పనులు ఎక్కడిక్కడే పడకేశాయి... దాదాపు ఆరేడు నెలలుగా నిధులు విడుదల కాలేదనే ఆయా అధికారులు వాపోతున్నారు... అప్పులు చేసి అరకొరగా నెట్టుకొస్తున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు... ఇదిలా ఉంటే గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ, అపరిశుభ్రత బాలేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.. ఇవన్నీ బాగు చెయ్యాలంటే పంచాయతీల్లో పైసలు లేవు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడిన నాటి నుండి ఇదే పరిస్థితి దాపురించింది..గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సైతం పంచాయతీలపై చిన్నచూపే తప్ప అభివృద్ధి చేసింది శూన్యమనే ఆరోపణలు ఉన్నాయి..పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియడంతో ఆయా పంచాయతీలకు స్పెషల్ అధికారులను నియమించారు... వారిని నియమించినప్పటికీ ఎటువంటి ఉపయోగం లేకుండా పోయిందని చెప్పాలి.గడిచినా పంచాయతీలకు నిధులు లేకపోవడంతో స్పెషల ధికారులు మేము చేసేది ఏమీ లేదంటూ చేతులెత్తేచారు. ఎక్కడ చూసినా డ్రైనేజీల వ్యవస్థ కుంటుపడింది. ప్రజలు పంచాయతీ కార్యదర్శులను ప్రశ్నిస్తే జీతాలు లేకనే ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీలకు నిధులు లేక అభివృద్ధి పనులు ఆగిపోతున్నాయని సమాధానం ఇస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు..

## చేసేది ఏమీ లేదంటూ చేతులెత్తేస్తున్న స్పెషల్ అధికారులు...

పంచాయతీల్లో పైసలు లేనిది తామేమీ చెయ్యాలని ప్రత్యేక అధికారాలు బహిరంగంగానే చెబుతున్నారు..పంచాయతీలో ఎక్కడ చూసినా డ్రైనేజీల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది వర్షాకాలం వస్తే చాలు డ్రైనేజీలు లేకపోవడంతో రోడ్లపైకి మురుగునీరు రావడంతో దుర్వాసన వెదజల్లుతోంది దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు..గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి న వైద్య అధికారులు డ్రైనేజీ వ్యవస్థ కారణంగానే అంటువ్యాధులు సోకుతున్నాయని చెప్పటం గమనార్హం! ఏ గ్రామాల్లో చూసిన జ్వరాలే అధికారులు స్పందించి ఇప్పటికైనా గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు....

# బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నరసన

## - స్వచ్ఛందంగా బంద్ పాటించిన తుక్కుగూడ మున్సిపాలిటీ.
## - నిరసన ర్యాలీలో పాల్గొన్న బిజెపి అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్.






మహేశ్వరం, ఆగస్టు 16 నిజం, న్యూస్ ప్రతినిధి: బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ తుక్కుగూడ మున్సిపాలిటీ బందుకు పిలుపునిచ్చిన బీజేపీ,ఆర్ ఎస్ ఎస్, విశ్వహిందూ పరిషత్ తో పాటు పలు హిందూ సంఘాలు, తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోఉన్న రావిర్యాల, సర్దార్ నగర్, మంఖల్,తుక్కుగూడ పట్టణంలో నల్లజండాలు పట్టుకొని ర్యాలీని నిర్వహించారు. బాంగ్లాదేశ్ లోహిందువులపై జరుగుతున్న హింసాత్మాక దాడులను ఖండిస్తూ స్వచ్చందంగా షాపులు బందు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్ తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంత్రేకర్ మధుమోహన్ తో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఒకప్పుడు బంగ్లాదేశ్ లో తినడానికి తిందిలేక చాలా ఇబ్బందులు పడే వారానికి గుర్తు చేసారు. బంగ్లాదేశ్ ప్రజలకు ప్రాణం పోసింది ఆక్కడ ఉండే మన ఇస్కాన్ టెంపుల్ సంబంధించిన పూజారులని తెలిపారు. ప్రతి రోజు కొన్ని వెలమందికి ఆహారాన్ని అందించి వాళ్ల ప్రణాలను కాపాడరని హర్షం వ్యక్తం చేసారు. కానీ కొన్ని సంవత్సరాల తరువాత ముస్లిం మతానికి చెందిన కొందరు ఎవరైతే ఇస్కాన్ టెంపుల్ ప్రధాన పూజారి ఉంటాడో వారినే ముందుగా చిత్రహింసలు పెట్టి నడిరోడ్డు పై విచక్షణ రహితంగా దాడి చేసి చంపిన ముర్ఖులని ఆయన ధ్వజమెత్తారు. బాంగ్లాదేశ్ లొ 8శాతం ఉన్న మన హిందువులను భర్తల కళ్ళముందే భార్య పిల్లలను నానా హింసలు పెట్టి అత్యాచారాలు చేస్తున్నారని అన్నారు. ఈలాంటి వారిని కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్లకు సపోర్ట్ చేస్తుందని ఆగ్రహం వ్యకం చేసారు. ఇకనైనా మన తుక్కుగూడ ప్రజలు మేల్కొని బాంగ్లాదేశ్ లొ జరువుతున్న హింసకాండను మనదాకా రానివ్వొద్దని ప్రతి ఒక్క హిందువు దేశ రక్షణకై కంకణ బద్దులై నిలవాలని అన్నారు. ఎవరైనా మత విద్రోహ శక్తులకు అండగా ఉండి వారిని ప్రోత్సహించే వారిని వెంటనే ప్రభుత్వం వారిని గుర్తించి తగిన చేర్యలు తీసుకోవాలని కోరారు. హిందువులంతా ఏకమై సంఘ విద్రోహ శక్తులను పరద్రోలాడానికి సిద్ధంగా ఉండాలని తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమం తుక్కుగూడ మున్సిపాలిటీ చేర్మెన్ కాంటెకార్ మధుమోహన్, కన్సిలర్లు జాపాల భావన సుధాకర్, బోధ యాదగిరి రెడ్డి, శివకుమార్ రాజు, సీనియర్ న్యాయవాది అశోక్ కుమార్, శ్రీనివాస్ దేవేందర్ కృష్ణ దేవేందర్ యాదవ్ హిందూ సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు:ఎస్ ఎస్ కె సమాజ్




సంగారెడ్డి ఆగస్టు 16( నిజం చెపుతాం) సంగారెడ్డి పట్టణంలో ఎస్ ఎస్ కె సమాజ్ లో సామూహిక వరలక్ష్మి వ్రతాలూ అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంగారెడ్డి లోని పాత బస్ట్ స్టాండ్ దెగ్గర 'ఎస్ ఎస్ కె సమాజ్' ఫంక్షన్ హాల్ లో ఈ 'పుణ్యకార్యం' సంపూర్ణం చేసారు. సోమవంశ సహస్రార్జున క్షత్రియ' వంశీకులుగా పిలువబడే ఈ ప్రజలు హిందూ సంప్రదాయాలు పాటించడంలో ఎప్పుడు ఒకడుగు ముందుకే వుంటారు. ఈ సంవత్సరం కూడా పకడ్బందీగా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేసుకొని సంప్రదాయబద్ధంగా వేదం పండిత, బ్రాహ్మణుల సూచనల ప్రకారం వారి ఆధ్వర్యంలో సామూహిక శ్రావణమాస లక్ష్మివ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కె సమాజ్ క్షత్రియా(పట్కరి) కులస్తులు, వందల సంఖ్యలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఒక్కసారిగా వాతావరణం ఆధ్యాత్మిక మాయమై పాల్గొన్న ప్రతి ఒక్కరు జగజ్జనని అమ్మవారి అనుగ్రంలో మునిగి తేలారు. ఎస్ ఎస్ కె సమాజ్ సంగారెడ్డి అధ్యక్షులు వారి కార్యనిర్వాహక బృందం సభ్యులు అద్భుతమైన సేవ కార్యక్రమాలు చేసారు. తద్వారా ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది.

# పెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలు చల్లగా ఉండాలి

## - మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.




మహేశ్వరం ఆగస్టు 16 నిజం న్యూస్ ప్రతినిధి :పెద్దమ్మ తల్లి దీవెనలతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని ఎన్ డి తండా లో నూతనంగా నిర్మించిన ఆలయ ఉత్సవాలకు మాజీ సర్పంచ్ మెగావత్ రాజు నాయక్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..శ్రీ పెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ప్రజలందరినీ చల్లగా చూడాలని ఆమె వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోచారం సుధాకర్ రెడ్డి, కర్రొల చంద్రయ్య ముదిరాజ్, మునగపాటి నవీన్, మాజీ సర్పంచులు మంత్రి రాజేష్, బందారు లింగం, పిఎసిఎస్ డైరెక్టర్ కడమోని ప్రభాకర్, అల్లే శ్రీశైలం, ఎండి తండా ఉత్సవ కమిటీ సభ్యులు, తండా పెద్దలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

## - పి వై ఎల్ - పి ఓ డబ్ల్యూ అశ్వారావుపేట మండల కమిటీలు డిమాండ్



అశ్వారావుపేట, ఆగష్టు-16,(నిజం చెపుతాం) అశ్వారావుపేట మండల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( సీ హెచ్ సి ) డాక్టర్ విద్యాసాగర్ కు పి వై ఎల్ - పి ఓ డబ్ల్యూ మండల కమిటీలు అధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. అశ్వారావుపేట మండలం పి వై ఎల్ - పి ఓ డబ్ల్యూ మండల కమిటీలు వినతి పత్రం అందజేస్తూ మాట్లాడుతున్న ప్రగతి శీల యువజన రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ లు పాల్గొని మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో పెరుగుతున్న విష జ్వరాలను అరికట్టాలని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, గనేరియా, చికున్ గున్యా, మాదిరిగానే కొత్తగా జోకా వైరస్ కూడా దోమల ద్వారానే వస్తున్నాయి. జూన్ వరకు అధికారులు లెక్కల ప్రకారం 964 డెంగ్యూ కేసులు వెలుగులోకి రాని కేసులు చాలా ఉన్నాయి. దోమతెరలు అందించాలి. ప్రతి గ్రామంలో క్లోరినేషన్, శానిటేషన్, ఐఆర్ ఎస్ ( ఇండూర్ రెసిడ్యూయల్ స్ప్రే ) చల్లాలి,ర్యాపిడ్ పరీక్షలు ఇంటింటికి తిరిగి చెయ్యాలి. అని వారు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ మండల అధ్యక్షుడు బాడిస లక్ష్మణ్ రావు పి వై ఎల్ మండల కార్యదర్శి కుంజా అర్జున్ పి ఓ డబ్ల్యూ మండల కార్యదర్శి రాలు కంగాల భూలక్ష్మి పి వై ఎల్ నాయకులు పిచ్చోడి మంగరాజు కొమరం భీమరాజు కారం వెంకటేష్ సోడెం కన్నారావు కంగాల వెంకటేష్ తదితరులు పాల్గొని మాట్లాడినారు.

# వాజ్ పేయి సేవలు మరువలేనివి

## - బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి




చేవెళ్ల, ఆగస్టు 16 (నిజం న్యూస్) : భారత దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని బీజేపీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అత్తెల్లి అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. వాజ్ పేయి దేశానికి మూడుసార్లు ప్రధాని బాధ్యతలు చేపట్టి నిస్వార్థ రాజకీయ నాయకుడిగా అందరి మన్ననలు పొందిన నేత అని కొనియాడారు. 'నేషన్ ఫస్ట్' స్ఫూర్తితో నిండిన ఆయన జీవితం ప్రజాప్రతినిధులకు మార్గదర్శకమని అన్నారు. చిన్న వయసులోనే ఆయన సామాజిక కార్యక్రమాలను చేపట్టారని, వాజ్ పేయి స్ఫూర్తితో యువత పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆంజనేయులు గౌడ్, కుంచం శ్రీనివాస్, అడ్డేట్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అల్లవాడ శ్రీనివాస్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, చేగూరి ప్రవీణ్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, భార్గవ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గణేష్, జై సింహ రెడ్డి, నల్ల నవీన్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండల కేంద్రంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



మాడ్గుల ఆగస్టు 16 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలో శుక్రవారం రేవంత్ మిత్రమండలి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ దిష్టిబొమ్మను ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే ఇటీవల మహిళలపై అనుచిత వాక్యాలు చేసిన కేటీఆర్ మహిళలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సూదిని శరత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ దేవయ్య గౌడ్,రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, ఎమ్మె శ్రీనివాస్,ఎమ్మె పరమేష్,కుర్మ బీరయ్య, కాసాని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.